రైతులకు ఒక శుభవార్త!
పార్వా, దాల్వా పని సంటింకు అధిక దిగుబడి నిచ్చు వరి వంగడములు R. P 1991 మరియు తెల్ల హాంస ఈ క్రింది చిరునామా వారి వద్ద అమ్మకమునకు సిద్ధముగా నున్నవి. వలయువారు వెంటనే సంప్రదించవలెను.
శ్రీ ఐ. సూర్యనారాయణరాజు
మెయిన్‌రోడ్, కైకలూరు. ఫోన్ నెం. 55.

304036

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

లక్ష్మీజనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ.
మంచి దర్శపవరం బెనారస్ బంగారు పూడు
పట్టు చీరలకు

ఉదయం *** విజయవాడ శుక్రవారం 5—5—1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచి 34 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ పూటకు 2 పైసలు మొత్తం 18 పైసలు

రైతుకు పరపతిపుట్టక వ్యవసాయ ఉత్పత్తి దెబ్బతినే ప్రమాదం

ఆర్డినెన్సుపై శ్రీ తిమ్మారెడ్డి హెచ్చరిక

భూమి సంస్కరణలపై త్వరలో విజయవాడ, హైదరాబాదులో సదస్సులు జరుపనున్నట్లు వెల్లడి

"రాష్ట్ర ప్రభుత్వము తలపెట్టిన భూమి సంస్కరణల ధోరణి చూస్తే, భూమి అంతా తుదకు ప్రభుత్వసొత్తేనని అంటారేమోనని తుదకు అనుమానం కలుగుతోందని" మాజీ రెవెన్యూ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఇవాళ మధ్యాహ్నం ద్వారకా హోటల్‌లో జరిపిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలిపారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 4:

ప్రభుత్వం ప్రకటించిన ఆర్డినెన్సువల్ల రైతుకు పరపతి పుట్టగుండా పోతుందని అందువల్ల ఉత్పత్తి దెబ్బతింటుందని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. "ధరావత్తు లేదని అప్పు ఇచ్చేవారు ఇవ్వరు. ప్రభుత్వం నిర్ణయించిన భూమి పరిమితులకు పైన అప్పు అభిలషిస్తున్నారు. భూమిపై గరిష్ఠ ప్రమాణం నిర్ణయించేముందు, ప్రభుత్వం పట్టాదారులే ఇతర వృత్తులపైన ఆధారపడేవారి ఆదాయానికి కూడా గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించాలి. ముందు ప్రభుత్వం క్రింద ఉన్న ఏభై లక్షల ఎకరాలు పేదలకు పంచాలి, తమదగ్గర ఉన్న పెద్ద ఉద్యోగులను 12 వేలకు సాలీనా ఆదాయాన్ని నిర్ణయించాలి అని ఆయన సూచించారు

గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడంవల్ల వచ్చే భూమి ప్రభుత్వందగ్గర ఉన్న భూమిలో నూటికి ఐదోవంతు అయినా ఉండదు. ఒక్క చిత్తూరు జిల్లాలోనే రెండులక్షల ఎకరాలు పంచవలసిన భూమి ప్రభుత్వందగ్గర ఉన్నదని అని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

చిన్న పొదలున్న అడవులను, అడవుల బాటితనుండి తప్పించి, పండ్లతోటలకు వ్యవసాయానికి ఇవ్వవచ్చునని కృష్ణాజిల్లాలో తాము రెవెన్యూమంత్రిగా ఉన్నప్పుడు 200 ఎకరాలు ఆ విధంగా హరిజనులకు కిచ్చామని తెలియజేశారు.

ప్రభుత్వవిధానాలు, రైతు శ్రేయస్సుకు వ్యతిరేకంగా ఉన్నవని, పొలంపున్న రైతు ప్రభుత్వానికి కంటుకంగా ఉంటాడనుకోవడం పొరపాటనీ ఇప్పుడు దేశంలో విదేశాలనుంచి వచ్చే ద్రవ్యం పుష్కలంగా ఉన్న రాజ్యం పక్షాలే ప్రమాదకర పరిస్థితి ఎప్పుడైనా తేగలవని ఆయన చెప్పారు.

పది ఎకరాలున్న రైతు బిడ్డలకు చదువు చెప్పించుకోవడమూ, అవసరాలు గడుపుకోవడమూ కష్టమని, ఒక్క రైతు వ్యవహారంలోనే గాక మిగతా వ్యక్తులు ఆదాయాలకు పరిమితి పెట్టాలని ఆయన సూచించారు.

భూమి దాహం ఈ సంస్కరణలవల్ల తీరేది కాదని, తాము సంస్కరణలకు వ్యతిరేకులము కాదని, వాస్తవాన్ని గమించుమన్నదే తమ సలహా అని చెప్పారు. భూమి సంస్కరణలు అనే పదజాలము ముందు కమ్యూనిస్టులు కనిపెట్టినది. ఇప్పుడు కాంగ్రెస్‌వారు చేపట్టారని, ఇది రైతులోకము అవస్థకే దారితీయగలదని గావున జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు.

ఈ నెలలో విజయవాడలోను, హైదరాబాదులోను సంస్కరణలు గురించి ఆలోచించడానికి సదస్సులు నిర్వహించగలమని శ్రీ తిమ్మారెడ్డి వెల్లడించారు.

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు సత్వరం పూర్తిచెయ్యాలని సాంఘిక సంక్షేమం పేరిట నాగార్జునసాగర్ ఖర్చులో మూడు కోట్ల రూపాయలు కోత పెడిగాదని హితవు చెప్పారు. తాము మంత్రిగాఉండగా శ్రీ సంజీవ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి గారలు విద్యామందిరాలకు వారు ప్రాధాన్యం ఇవ్వాలంటే, ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని తాము అంటూ ఉండేవారమని అన్నారు.

తమపై క్రమశిక్షణ చర్య గురించి అఖిల భారత కాంగ్రెస్‌కు తాము ఇంకా వ్రాయలేదని, ప్రదేశ్‌కాంగ్రెస్‌ను తాము గుర్తించడము లేదని అన్నారు. రాజకీయ బాధితులకు ఉపకార వేతనాలు ఇచ్చే సందర్భంలో కేంద్రమంత్రి శ్రీ పంత్‌ను కలుసుకోడానికి కొన్నాళ్ల తరువాత తాము ఢిల్లీ వెడతామన్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్ హర్షం

వ్యవసాయ భూముల అన్యాక్రాంతాన్ని నిషేధిస్తూ, ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్ సాహసోపేతము, చరిత్రాత్మకము, గొప్ప ఫలితాలకు దారితీసే చర్యగా శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ ప్రశంసించారు. ధైర్యంగా ఈ చర్య తీసుకున్నందుకు ముఖ్యమంత్రిని ఆయన అభినందించారు.

ఎం. పి. ల టెలిఫోన్ బిల్లు బకాయిలు

రు. 116 వేలకు పైగా ఉన్నట్లు లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, మే 4 : 83 మంది లోకసభ సభ్యులు, 60 మంది రాజ్యసభ సభ్యులు మార్చి 1వ తేదీవాటికి రు. 1,16,444 ల మేరకు టెలిఫోన్ బిల్లులు బకాయిపడ్డారు.

ప్రస్తుత లోకసభకు తిరిగి ఎన్నికైన 4వ లోకసభ సభ్యులు ఎనిమిదిమందని టెలిఫోన్ శాఖకు రు. 260లు నుంచి రు. 10,220 ల వరకు చెల్లించవలసి ఉన్నారు.

బకాయిపడిన సభ్యులు : శ్రీ ఎన్. కె. పి. పాల్టే(రు. 10220), శ్రీ పి. సి. దేశాయ్ (రు 344), శ్రీ వి. కె. కృష్ణమేనన్ (రు. 1045), శ్రీ దిగ్విజయనారాయణసింగ్ (రు. 8340), శ్రీ ఎన్. ఎం. బెనర్జీ (రు. 1516), శ్రీ ఆర్. ఆర్.. సింగ్‌దేవ్ (రు. 456), శ్రీ కె ఎన్ తివారి (రు 260) (ఈ బిల్లు వివాదంలో ఉంది.) శ్రీ బూటాసింగ్ (రు. 825).

బకాయాలు చెల్లించవలసినదిగా 35 మంది మాజీ సభ్యులకు నోటీసులు రిమైండరు ఇస్తున్నారు

శ్రీ బి కె దాస్ చౌధురీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా లిఖితపూర్వకంగా ఈ సమాచారం అందజేయబడింది.

బకాయిపడిన మాజీ సభ్యులలో శ్రీయుతులు ఎస్. డి. మానే (రు 5190) మనుభాయ్ షేల్ (రు 940), అబ్దుల్ మునిదార్ (రు. 1805), కేకర్‌సింగ్ (రు 3470), [illegible] (రు. 1155), శ్రీమతి [illegible] (రు. 4858 , జే ఎస్ పాజా [illegible] (రు. 1446), ఎం. ఎల్ మీనా (రు 2621), బి. కె. డి. బర్మన్ (రు 3304) బక్కిరెడ్డి (రు 1227), మానవేంద్ర షా(రు 1599), కామేశ్వర్‌సింగ్ (రు 1900) శరణ్ (రు 4255), డి. ఎస్ పటోడియా (రు 2819), జమునాలాల్ బెర్వా (రు. 1359), మొదలయినవారి పేర్లు ఉన్నాయి

ప్రభుత్వ భూసంస్కరణల విధానంపై సమగ్ర చర్చ

లోకసభలో పలువురు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 4 : ప్రభుత్వం అనుసరిస్తున్న భూసంస్కరణల విధానంపై సమగ్రమైన చర్చ జరగాలని నేడు లోకసభలో పలువురు సభ్యులు గట్టిగా కోరారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీనాథరావ్ మీర్జా ఈ సమస్యను ప్రస్తావించి భూకమతాల పరిమితి విషయంలో ప్రభుత్వ వైఖరి పట్ల దేశంలో వివాదం ఏర్పడిందని, ప్రభుత్వం తన విధానాన్ని ఎలాంటి అనుమానాలకు తావు లేని విధంగా స్పష్టం చేయాలని కోరారు.

శ్రీ మీర్జా చేసిన సూచనను శ్రీయుతులు పి. వెంకటసుబ్బయ్య, కె. ఎస్. తివారి, కె. సూర్యనారాయణ ఎమ్. ఆర్. సాయ్ సి (కాంగ్రెసు సభ్యులు), సమర్ గుహ (ప్రజా లిస్టు) లు బలపరిచారు.

ప్రభుత్వం ఈ సూచనకు వెంటనే సమాధానం చెప్పలేదు.

మిజోరం మంత్రివర్గం

ఐజాల్, మే 4: మిజో యూనియన్ శాసనసభా పార్టీ నాయకుడు శ్రీ చుంగా నాయకత్వాన నలుగురు సభ్యులతో మిజోరం మంత్రివర్గం నిన్న ఇక్కడ పదవీస్వీకారం ప్రమాణం చేసింది.

లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. పి. ముఖర్జీ మంత్రివర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు.

ఆర్డినెన్స్‌పై విశాఖ జిల్లాలో విమర్శ

(స్వకీయ విశేషం)

విశాఖపట్నం, మే 4 : భూకమతాలపై గరిష్ఠ పరిమితిని విధించడం వల్ల పైలక్ష్య నిష్ప్రయోజనమూ రాదని, పేదరికం నిర్మూలనమూ జరగదని సమస్త అభిప్రాయము ఇక్కడ వ్యక్తమయింది. హంగామా అయితే పది ఎకరాలు, మెట్ట అయితే 25 ఎకరాల మించి ఉన్న భూమి అన్యాక్రాంతాన్ని నిషేధిస్తూ ప్రభుత్వము జారీ చేసిన ఆర్డినెన్స్‌పై ఈ జిల్లాలో అనుకూలమయిన, ప్రతికూలమైన అభిప్రాయాలు వినవచ్చాయి.

ఈ జిల్లాలోని మెట్ట లేదా హంగామా భూములను డెల్టాలోని భూములతో సమం చేయ వీలులేదని అంటున్నారు.

ప్రస్తుతపు ఆర్డినెన్స్ వల్ల జిల్లాలో వేలకొద్దీ గా కుటుంబాలు దెబ్బతింటాయి. అయితే ఎంతమంది దీనివల్ల లాభం పొందుతారనేది సందేహాస్పదమని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు. జమీందారీ విధానం రద్దువల్ల జిల్లా ఆర్థిక పరిస్థితి వ్యక్తుల పరిస్థితి ఏమాత్రం బాగుపడలేదని ఈ వర్గాల వారు ఈ సందర్భములో పేర్కొన్నారు.

భూముల ధరలు ఇదివరకే పడిపోయాయి. ఎక్కువ భూములున్న భూస్వాములకు ఇప్పుడు వ్యవసాయ పరపతిని కోల్పోతున్నారు.

ఆర్డినెన్స్ పట్ల సి. పి. ఐ., తదితర పక్షాలు హర్షం వెలిబుచ్చారు. మరికొన్ని వర్గాలు ఆర్డినెన్స్‌ను "బాధ్యతారహితమైనదిగా పేర్కొన్నాయి. ఆర్డినెన్స్ ఏ విధంగా అమలు జరుగుతుంది. దుర్బల వర్గాలకు ఏ విధంగా లాభిస్తుంది అన్న విషయంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వివరాలను రూపొందించ లేదని వారు అన్నారు

ఉదాహరణకు విజయనగరం రాజా పెద్దఎకరాల వ్యవసాయ భూములతోను, తోటలతోను ఒక ధర్మ సంస్థను ఏర్పాటు చేశారు. వీటిలో కొన్ని భూములను దీర్ఘకాలిక ప్రాతిపదికపై కౌలుకు ఇచ్చారు. ఈ ధర్మసంస్థలు ఏమి కాలోతున్నాయి అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

ఆర్డినెన్స్ 1970 నుంచే అమలులోకి వచ్చినట్లు ప్రకటించి ఉండవలసినదని, ఎందుకంటే, ఇంతకుముందే పెద్దమొత్తాలు చేతులు జరిగిపోయాయని ఎం. ఎల్. ఏ. శ్రీ కె. వి. పద్మనాభరాజు అన్నారు.

భూగరిష్ఠ పరిమితి వల్ల సహకార చక్కెర మిల్లులకు దెబ్బ తగులుతుంది.వ్యవసాయ క్షేత్రాలు వ్యవసాయ కుటుంబాలు నాశనమవుతాయి. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను జారీ చేయడంలో బాధ్యతారహితంగా ప్రవర్తించినదని, జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి కూడా దీనివల్ల కుంటుపడుతుందని ఇక్కడ కాంగ్రెసు వర్గాలవారు అనుకుంటున్నారు. పూర్తిగా వ్యవసాయం మీదనే జీవిస్తున్న వందలాది కుటుంబాలు ఇప్పుడు పూర్తిగా దెబ్బతినిపోతాయి.

సి. వి. కె. రావు విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 4 : వ్యవసాయ భూముల అన్యాక్రాంతమును నిషేధిస్తూ ప్రభుత్వము ఇప్పుడు ఆర్డినెన్స్ అమలుజరుపడం వల్ల పెద్ద ఒరిగేదేమీ లేదని ఇది ప్రచార ప్రయోజనాన్ని పొందడానికి ఉద్దేశించినదేనని శాసనసభ్యుడు శ్రీ సి. వి. కె. రావు విమర్శించారు. ఆయన తన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు :—

గ్రామాలలో ప్రజల దరిద్రులకు భూపతి గుత్తస్వామ్యంగా తమ చేతుల్లోకి పోకుండా నిరోధించడానికి చేసిన ఆర్డినెన్సు ఇది? అధికార పార్టీ భూసంస్కరణలను గురించి కొన్ని దశాబ్దాలు వల్లిస్తూనే ఉంది.

మిగతా 8 వ కాలంలో

వరంగల్లు జిల్లా గ్రామంలో నక్సలైట్ల దాడి : ఇద్దరి హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 4 : సాయుధులైన ఆరుగురు నక్సలైట్లు, ఈ నెల రెండవ తేదీ రాత్రి వరంగల్లు జిల్లా మహబూబాబాద్ తాలూకా నరసిమ్మాలగుడా గ్రామంలోసర్పంచి ఇంటిపై దాడిచేసి సర్పంచి శ్రీ పంగా సోమేశ్వరరెడ్డిని, అతని తండ్రి శ్రీ రామలింగయ్యను హత్య చేసినట్లుగా ఇవ్వాళ ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఆరుగురు నక్సలైట్లతో నలుగురు కాపలా కాస్తున్నట్లు ధరించి తుపాకులు, గొడ్డళ్లు, కత్తులతో దాడి జరిపినట్లు తెలుస్తున్నది.

ఈ నక్సలైట్లు ముందుగా సర్పంచి అన్నగారిని కట్టివేశారని తెలుస్తున్నది. ఆ తరువాత సర్పంచి భార్యను, పదిమందిని బెదిరించారు. సర్పంచిని అతడి తండ్రిని పెరటిలోకి తీసుకు వెళ్లి కట్టివేసి, పొడిచి చంపినట్లు పోలీసు సమాచారం తెలుపుతున్నది.

అనంతరం దుండగులు సర్పంచి ఇంటిలో భూమికి సంబంధించిన రికార్డులు బయటకు తెచ్చి తగుల బెట్టారు. సర్పంచికి చెందిన చేతి గడియారం, ఉంగరం, బంగారు ఆభరణాలు పొల్లగొట్టుకు పోయారు.

దుండగులను పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా అన్వేషణ జరుపుతున్నారు. ఈ సందర్భంలో స్నైఫర్‌డాగ్‌లతో సహా పోలీసు కుక్కలను కూడా పంపారు.

మే నెలలో భుట్టో ముజిబ్‌ల సమావేశం

వియన్నాలోగాని, జెనీవాలోగాని సంభవమని పాక్ పత్రిక వెల్లడి

కరాచీ, మే 4 : మేనెలాఖరులోగా పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబ్ జెనీవాలోగాని, వియన్నాలోగాని కలుసుకోవచ్చునని "మార్నింగ్ న్యూస్" పత్రిక నేడు ఒక వార్త ప్రచురించింది.

శ్రీ భుట్టో అభిప్రాయాలను ఈ పత్రిక ప్రతిబింబిస్తున్నదని ప్రతీతి.

పాక్ అధ్యక్షుడు ముస్లిం దేశాల పర్యటన మే 15న ముగించిన తరువాత, జూన్‌లో ఢిల్లీలో శ్రీమతి గాంధీతో శిఖరాగ్ర సమావేశం జరిపే ముందు బహుశా భుట్టో ముజిబ్‌లు చర్చలు సంభవమని కూడా ఆ పత్రిక వ్రాసింది.

పోయిన నెలలో రెండు సార్లు పాకిస్తాన్ బంగ్లాదేశ్ రాయబారులు కలుసుకుని చర్చలు జరిపారు. మొదటి చర్చలు బర్మాలోను, రెండవ దఫా చర్చలు సింహళంలోను జరిగాయి. మొదటి సమావేశంలో బంగ్లా విదేశాంగ మంత్రి సందేశాన్ని భుట్టోకు అందజేయవలసినదిగా బంగ్లా రాయబారి పాక్ రాయబారికి ఒక సందేశాన్ని అందజేశారు అని కూడా ఆ పత్రిక వ్రాసింది.

రెండవ సమావేశంలో భుట్టోకు షేక్ ముజిబ్ పంపిన సందేశాన్ని పాక్ రాయబారికి అందజేయటం జరిగిందని కూడా ఆ పత్రిక వ్రాసింది.

—:o:—

కేసనీలో ప్రధాని 2 రోజుల విశ్రాంతి

అల్మోరా, మే 4 : అల్మోరా జిల్లాలోని కేసనీలో మే 5, 6 తేదీలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విశ్రాంతి తీసుకుంటారు. కుమాన్ పర్వతశ్రేణిలో కేసనీ అత్యంత సుందర ప్రదేశం. మేనెల 7వ తేదీ ఉదయం అల్మోరా మీదుగా ప్రధాని ఢిల్లీకి బయలు దేరుతారు. అల్మోరాలో ప్రధాని బహిరంగ సభలలోనూ, కార్మికుల సభలోనూ ప్రసంగిస్తారు.

సన్నకారు రైతులకు గొర్రెలు, పొట్టేళ్లు

కడప, మే 4 : సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ అధ్యక్షులు అయిన జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి. గిరి యిటీవల సిద్దవటం తాలూకా, రామాపురం గ్రామంలో జరిగిన సభలో 59 మంది సన్నకారు రైతులకు గొర్రెలు, పొట్టేళ్లను పంపిణీ చేశారు.

ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ కౌసర్‌రావ్ మాట్లాడుతూ, సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ పనిచేయడం ప్రారంభించి ఒక సంవత్సరం అయిందని, యీ సంవత్సరంలో 29700 మంది సన్నకారు రైతులను గుర్తించిందన్నారు.

సమితి అధ్యక్షుడు శ్రీ వెంచిరెడ్డి, డా. ఆంజనేయులు, జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. వి. గిరి ప్రసంగించారు.

తొలుత శ్రీ వై. చిన్న సుబ్బరాయుడు కలెక్టరుకు స్వాగతం చెప్పారు. (స్వనిః)

సమాజ పాఠశాలలుగా ప్రాథమిక పాఠశాలలు

ప్రాథమిక విద్యావ్యాప్తికి కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ సూచన

న్యూఢిల్లీ, మే 4 : దేశంలోని ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలను "సమాజ పాఠశాలలు"గా మార్చివేయాలని కేంద్ర విద్యా శాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నేడు ఇక్కడ విద్యా శాఖ కార్యదర్శుల సమావేశంలో సూచించారు.

ప్రాథమిక విద్యా వసతులను విస్తరింపజేయడంతోపాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని అంటూ, ప్రొఫెసర్ హసన్ ఈ సూచన చేశారు. 6 నుంచి 11 ఏళ్ల లోపు వయస్సు గలవారికి 1975—76 నాటికి, 6 నుంచి 14 ఏళ్ల లోపు వారి 1980—81 నాటికి ఉచిత సార్వత్రిక విద్యా సదుపాయాలు కల్పించడానికి ఇచ్చిన వాగ్దానం దీనివల్ల వెనకేరగలదని కూడా ఆయన చెప్పారు.

ఇప్పటి ప్రాథమిక పాఠశాలతో పోల్చి చూస్తే సమాజ పాఠశాలకు మూడు విశిష్టమైన లక్షణాలు ఉంటాయి అని మంత్రి అన్నారు : (1) విద్యార్థుల సంఖ్య విస్తరణ (2) అధ్యాపకుల సంఖ్య విస్తరణ (3) విద్యలో తీవ్రమైన మార్పు.

విద్యార్థుల సంఖ్య విస్తరణ ఎలా జరగాలో మీరిస్తూ 6 నుంచి 14 ఏళ్ల లోపువయసు గల విద్యార్థులకు 8వ తరగతి వరకు పూర్తి కాలం విద్య గరపడంతోపాటు అవే వయోపరిమితులకు లోబడి ఉన్న మిగతా పిల్లలందరికీ కూడా లోబలో కొంత సేపు చదువు చెప్పేందుకు ఒక కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని శ్రీ హసన్ సూచించారు.

14 నుంచి 25 ఏళ్ల లోపు వయస్సు గల చదువురాని యువకులకు "ఇష్టాగోష్ఠి విద్యా" సదుపాయాలు కల్పించాలనీ, 25 ఏళ్లకు పైబడిన నిరక్షరాస్యులైన వయోజనులకు అక్షరజ్ఞానం కలిగించే కార్యక్రమాలు చేపట్టాలనీ కూడా ఆయన వివరించారు.

అధ్యాపకుల సంఖ్య విస్తరణ విషయం ప్రస్తావించి, పాఠశాల కార్యక్రమాన్ని విస్తృతపరచేందుకు, మరింత పరిపుష్టం చేసేందుకు స్థానికంగా లభ్యమయ్యే ప్రతిభను వినియోగించుకోవాలన్నారు.

ఇందు నిమిత్తం వృత్తిదారులు, పింఛన్ పుచ్చుకున్న ఉద్యోగులు, స్త్రీలు, విద్యార్థుల సేవలను సమీకరించుకోవాలనీ, బోధనా సరాలకు వ్యవసాయ క్షేత్రాలను సానికంగా అదుబాటులో ఉండే భవనాలను వినియోగించుకోవాలనీ మంత్రి సూచించారు.

విద్యా ప్రమాణాలను మెరుగుపరచే సమస్యపై మాట్లాడుతూ వని— ఆనుభవము, సంఘ సేవ కార్యక్రమాలను ప్రవేశపెట్టాలని, భాష, గణితం, విజ్ఞాన శాస్త్రం మరింత బాగా బోధించాలనీ ఆయన అన్నారు.

స్వాతంత్ర్య రజతోత్సవాలు

లోకసభలో సూచనలు

న్యూఢిల్లీ, మే 4 : భారత స్వాతంత్ర్య రజతోత్సవాలు జరుపుకునే విషయంపై విదేశాలలోని భారత రాయబారుల కార్యాలయాలకు సవివరంగా మార్గదర్శక సూత్రాలను అందజేయాలని ఈ వేళ లోకసభలో పలువురు సభ్యులు నొక్కి చెప్పారు.

విదేశీ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్ర పాల్‌సింగ్, శ్రీ పి. ఆర్. దాసీమున్షీ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ విదేశాలలోని మన దౌత్య సంస్థలకు ఆదేశాలు పంపడం జరిగిందనీ, ఒక ఉన్నతాధికార సంఘం ఈ సమస్యను పరిశీలిస్తున్నదనీ చెప్పారు.

వివిధ భాషలలో తగిన పుస్తకాలు ప్రచురించడం, విదేశాలలో ప్రదర్శించేందుకు చలన చిత్రాలు తీయడం ఇంత వరకు తీసుకున్న నిర్ణయాలలో కొన్ని అని కూడా ఆయన తెల్పారు.

కాని రాయబారుల కార్యాలయాలు ఏమి చేస్తాయి ? మీరు చెబితేతప్ప వారు మధ్యతో ఏందులు చేసుకుని పూరుకుంటారు" అని శ్రీ ఇంద్రజిత్ గుప్తా అన్నారు.

శ్రీ పీలూమోడీ : అది నిమ్మ నీటిపిందు అయినా కావచ్చు.

పెక్కు దౌత్య సంస్థలలో "బాపూజీ" చిత్ర పటాలు సముఖంగా ప్రదర్శించబడటం లేదని ఒక సభ్యుడు ఫిర్యాదు చేయగా అదొక విషయం పరిశీలించ గలమని ఒక మంత్రి అన్నారు.

ఒక కాంగ్రెసు సభ్యుడు : బాపూజీ ఎవరు.

(4 వ కాలం తరువాయి)

కురచ, కురచగా ఇటువంటి చర్యలు ఏదో ఒకటి తీసుకుంటూనే ఉన్నది. ఇదంతా భూస్వాములు ముందుగా జాగ్రత్త పడటం వంటిదని హెచ్చరికలు చేయటం వంటిది. అధికార కాంగ్రెసు ఏదో విప్లవాత్మక సంస్కరణలు అమలు జరపబోతున్నదని అని గ్రామీణ ప్రజలకు కన్నీళ్ళు తుడవటం వంటి చర్య లేది. భూస్వాములు, తమ భూమినంతా బంధువర్గాల పేరు పెట్టి అన్యాక్రాంతం చేస్తున్నారని నేను అనేక పర్యాయములు ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. భూస్వాముల డామ్మంట్ స్టాక్ కంపెనీ ఏర్పడుతుందని, కాగా ఈ భూస్వామ్య సంస్కరణలు ప్రజలను దగా చేయడం వంటిదేనని హెచ్చరించారు. ఇప్పుడు శాసనసభను జరుపుగా సమావేశపరచాలని, ప్రతి జిల్లాలో ఒక్కొక్క వ్యక్తి చేతుల్లో ఎంత భూమి కేంద్రీకృతమయి ఉన్నదో, దానిని ఎంత మంటుకు ప్రజలకు నంచి పెట్టే వీలున్నదో ఈ సమావేశములో చర్చించాలని నేను ముఖ్యమంత్రిని కోరుతున్నాను. సత్యనిధాలకు దారి తీసే ఏ శాసనమైనా మంచి శాసనమనిపించుకొంటుంది. ప్రస్తుత ఆర్డినెన్స్ ప్రచార ప్రయోజనాన్ని మాత్రమే పొందడానికి ఉద్దేశించబడింది నా అభిప్రాయము .

హిమాలయ ప్రాంతంలో కాలి నడకన వినోద యాత్ర

వరంగల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల బృందం సాహస చర్య

వరంగల్, మే 4: వరంగల్ ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తర హిమాలయ పర్వత ప్రాంతాలలో 36 రోజుల పాటు కాలినడకన విజయవంతంగా యాత్ర జరిపి తిరిగి వచ్చారు.

శ్రీ టి. కె. నీలకంఠన్ నాయకత్వాన ఎనిమిది మంది విద్యార్థులు 1972 మార్చి 18 న భాణీపేటనుంచి ఢిల్లీ చేరుకుని అక్కడ నుంచి పాదయాత్రను కాంగ్రా అడవుల గుండాను కులూ లోయ గుండాను కైలాంగ్ స్పిటీ లోయలను చేరుకున్నారు.

అక్కడనుంచి శ్రీనగర్ లేహ్‌కు సంచరించారు. మన రక్షణ సిబ్బంది అనుమతితో ఆక్రమిత పాక్ భూభాగాన్ని కూడా ఈ విద్యార్థులు సందర్శించారు. సాహసోపేతమయిన ఈ విద్యార్థులకు వారి యాత్ర సాధువుగా ఉత్తరాదిలోని వివిధ సంస్థల స్పాన్సర్స్ ఎంతో సహకరించారు. ఈ బృందం ఢిల్లీకి మూడవ వారంలో వరంగల్ తిరిగి వచ్చింది. ఇందులో శ్రీయుతులు కె. నీలకంఠన్ నాయకుడు కె. ప్రసాద్, మధుసూదన్ ఎ. భట్టాచార్య, టి. బాబు, ఎస్. సామంత, ఎ. కె. దిలీప్ ఎస్. చక్రవర్తి వున్నారు. వరంగల్ నుంచి లండన్ వరకు అంతర్విశ్వవిద్యాలయ మోటారు శకట యాత్రను నిర్వహించాలని శ్రీ నీలకంఠన్ ఆలోచిస్తున్నారు.

ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలో 1972 జనవరిలో జరిగిన పరీక్షలలో 96 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 76 మందికి డిస్టింక్షన్, 89 మందికి ప్రథమ తరగతి లభించాయి.

1967 నుంచి కళాశాల ప్రిన్సిపాల్‌గా వుంటున్న ప్రొఫెసర్ ఎం. జె. కృపలానీ విద్యార్థుల తీర్పు పై మంచి ఏడాది ప్రిన్సిపాల్‌గా వుండడానికి అంగీకరించారు. సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. మదన్‌మోహన్ కళాశాల సాలక పర్యం అధ్యక్షులుగా వున్నారు. కళాశాలకు త్వరలోనే స్వయం పాలన ప్రతిపత్తి లభించేటట్లు.

ఆంధ్రప్రదేశ్‌కు కేరళ విద్యుత్తు: తమిళనాడుకు కేంద్రం అభ్యర్థన

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరతపై లోకసభలో మంత్రి శ్రీ కురీల్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 4 : కేరళనుంచి ఆంధ్రప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తి రవాణా చేయటానికి తమిళనాడు నిరాకరించినందువల్ల, యీ వ్యవహారంలో జోక్యం చేసుకొని కేరళ విద్యుత్తు ఆంధ్రప్రదేశ్‌కు సరఫరా అయ్యేటట్లు చూడవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్రం కోర్యాన్ని కోరిందని ఇరిగేషను విద్యుచ్ఛక్తిశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. కురీల్ నిన్న లోకసభలో శ్రీ పి. నరసింహారెడ్డికి తెలియజేశారు. ఇప్పుడు అనుమతించిన దానికంటె, ఎక్కువ మొత్తంలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసినదిగా కేంద్రం, తమిళనాడును అభ్యర్థిస్తున్నదనీ, తమిళనాడు సహాయపడుతుందనే ఆశిస్తున్నామనీ మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరతనుగురించి శ్రీ పి. వెంకటసుబ్బయ్య శ్రీ కె. సూర్యనారాయణలకు సమాధానం యిస్తూ, ప్రత్యేకించి నైవేలినుంచి విద్యు దుత్పాదన హెచ్చినందువల్ల, ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ విద్యుచ్ఛక్తిని సంచవలసినదిగా తమిళనాడును కోరటం జరిగిందన్నారు.

ప్రస్తుతం నైవేలి విద్యుత్తును ఒక్క తమిళనాడు మాత్రమే ఉపయోగిస్తున్నదనీ, యింకొక కేంద్ర ప్రాజెక్టు — కాల్పాక్కం అణువిద్యుత్ కర్మాగారం—ఉత్పాదనను యింకా ప్రారంభించవలసి వున్నదని ఆయన తెలియజేశారు.

ప్రస్తుతం ఆంధ్రలో విద్యుచ్ఛక్తి కొరత రోజుకు 15 లక్షల యూనిట్లుగా వున్నదనీ, ఆంధ్రప్రదేశ్ యీ క్లిష్ట స్థితిని అధిగమించేందుకుగాను, కొంత మిగులు విద్యుత్తు కలిగివున్న కేరళ, మైసూర్‌లో ఆంధ్రకు సహాయం చేయటానికి అంగీకరించాయనీ ఆయన చెప్పారు. రోజుకు 28 లక్షల యూనిట్లు, సమ్మతి చేయటంలో పాటు, తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌కు యిచ్చే విద్యుత్తును తన రవ

హో మి యో ప తి

హోమియోపతి డాక్టరుగా రిజిస్టేషన్ పొందుటకై ఇన్టిమేషన్ కొరకు వ్రాయండి Board of Homeopathic Practitioners Punjab, Fazilka (Punjab)

ఒక్కొక్క ఆర్డరుతో ఉచితంగా ఒక టైం పీస్ ఇవ్వబడును.

బల్బులతో 3 బ్యాండ్, మీకు నచ్చిన మోడల్ (బ్రాండ్) రేడియోలకు రు. 5/— అదనము వాయిదాల పద్ధతి కై మీ యింటి వద్దకే రు. 165/— కట్టినట్లయితే 5 సంవత్సరాల గ్యారంటీతో వ్రాయండి A SIA TRADING CO (A. M.) Wazirpur, Delhi-52.

విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్

అవుటర్ హార్బర్ ప్రాజెక్టు

టెండరు నోటీసు

No. CE(P)/14/72

విశాఖపట్టణం పోర్టు హార్బర్ ప్రాంతములో గల ఇసుక ఎత్తివేతకొరకు ఇన్టిమేషన్ చేయు నిమిత్తం అనుభవముగల కంట్రాక్టర్లు నిర్ణీత ఫారములో సీలువేసిన టెండర్లు కోరుచున్నది.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషన్లు సబ్మిట్ చేసినవారు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (పోర్టు) అవుటర్ హార్బర్ ప్రాజెక్టు, విశాఖపట్టణం పోర్టుట్రస్ట్, విశాఖపట్టణం—1 వద్ద లేదా ఆఫీసునందే సెట్టు ఒకటికి రు. 10 చొప్పున చెల్లించి తేది 24—5—72 వరకు ప్రతిరోజు ఉ. 9—00 మరియు సా. 4—00 గంటల మధ్య పని దినములలో యేనాడైనను పొందవచ్చును. టెండరు ఫారములు / స్పెసిఫికేషనులు యొక్క ఖరీదును స్పెషల్ ఆఫీసర్ మరియు చీఫ్ ఇంజినీర్ ఆఫీసర్ (ఆర్. ఇ. సెక్షన్) విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్, విశాఖపట్టణం వారి పని దినములలో యేనాడైనను చెల్లించి, అట్లు చెల్లించి పొందిన కాపీ రశీదును టెండరు ఫారముల సప్లయికై ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఎలెక్ట్రికల్) వారికి పంపు దరఖాస్తుతో జతపత్రములను పోస్టు ద్వారా టెండరు డాకుమెంట్లు పొందగోరు టెండరర్లు, నదరు టెండరు డాకుమెంట్లు పోస్టుద్వారా పొందుటకు కట్టు ఒకటికి రు. 2 అదనముగా పంపవలెను.

టెండరు డాకుమెంట్లు మరియు పోస్టల్ చార్జీల క్రింద చెల్లింపబడిన మొత్తము యే స్థితిలో కూడా తిరుగు జమ యివ్వబడదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఎలెక్ట్రికల్), అవుటర్ హార్బర్ ప్రాజెక్టు, విశాఖపట్టణం పోర్టుట్రస్ట్ వారి ఆఫీసు నందు టెండర్లు అందుకొనబడు తుదితేది 25—5—1972 మ. 2—30 గం. అవుతుంది. టెండర్లు అదేదినమరియు స్థలమున నందు సా. 3 గంటలకు ప్రాజెక్టు యొక్క టెండర్ల కమిటీ వారిచే హాజరై యున్న టెండర్ దర్లు సమక్షమున తెరువబడును. ఏ కారణము లను తెలుపకనే, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఎలెక్ట్రిక్) యే టెండరు నైననూ లేక అన్ని టెండర్లనైనా త్రోసివేయగల హక్కు రిజర్వు చేసికొనియున్నారు. మరియు తక్కువ టెండరును అంగీకరింప వలెనను బాధ్యతకు కూడా కట్టుబడి యుండదు.

ఎస్టిమేటు ఖరీదు రు. 19200.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఎలెక్ట్రికల్)

సాంకోల్ల కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్,

పూలుమ్ (పోస్టు) సాంకోల్ల (వి. గో. జిల్లా ఆంధ్రప్రదేశ్.)

(సైట్ (స్పేర్ పుగర్ తయారిదార్లు)

4847 స్టిలోల్స్— తే. 30 గ్రేడు 1971—72 స్టాకు తయారుగలదు చేయుటకు (స్పేర్ పార్ట్ హెల్పర్ సెల్ స్టిల్స్ నూపీ మరియు మెటల్ టెండర్లు కోరబడుచున్నవి. వారి టెండర్లు ఈ ఆఫీసుకు 9—5—72 సా. 5 గంటల లోపు అందవలెను. టెండరు ఫారములు, షరతులు, నిబంధనలను రు. 2 చెల్లించినవారికి ఈ ఆఫీసులో సరఫరా చేయబడును.

(సం) ఎస్. వెంకటరామయ్య బి.ఎ.ఎస్. మేనేజింగ్ డైరెక్టర్.

VI వ అసిస్టెంట్ సివిల్ కోర్టు, మద్రాసు.

O.S. No. 6877/71

వాది: వి.వి. విజయరాఘవన్

ప్రతివాదులు: వి. వి. ఆర్. ఎస్. హిందుమతరావు

(2) వి. వి. పార్థసారథి రావు

(3) వి. వి. సైదాబాయి అరుణదయాలదేవి

నెం: 11/232, మార్కాడి దేవాలయారోడ్, విజయవాడ (ఎపి)

దావా ఆస్తి తాకట్టు సత్రము క్రింద వడ్డీ మరియు అసలు రూపాయలు వసూలు కావలసిన రు. 20,200/— రాబట్టుకొనుటకై ప్రతివాదుల మీద వాది దాఖలు చేసిన పై దావా ప్రతివాదులు కోర్టుకు హాజరగుటకై తేది 27—6—72 నాటికి వాయిదా వేయబడి యున్నది.

సుప్రదాసు—18. ఎన్. కృష్ణమిత్ర, వాది తరపు అడ్వకేటు.

కావలెను

శ్రీ గాంధీ దీనబంధు ఆశ్రమము ఎయిడెడ్ హైస్కూల్, ఆవదాలపల్లి, శ్రీకాకుళం జిల్లానందు ఈ దిగువ ఉదహరించిన ఉపాధ్యాయుల నుండియు, విద్యార్థుల నుండియు దరఖాస్తులు కోరబడుచున్నవి.

యింగ్లీషు అసిస్టెంట్, సోషల్ అసిస్టెంట్, సైన్సు అసిస్టెంట్ పైన ఉదహరించిన B. Ed. అను గ్రేడ్ i లు గ్రేడ్ ii తెలుగు పండిట్స్‌ను గ్రేడ్ i లు గ్రేడ్ ii హిందీ పండిట్స్, క్రాఫ్ట్, ఏజికల్ ఇన్‌స్ట్రక్టర్స్ నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 10—6—72 తేదినాటికి ఈ దాఖాస్తులు చేరవలెను. దరఖాస్తు కాపీ శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధి వారి కార్యాలయమునకు పంపించ వలెను. 3, 4, 5, 6, 7 8, 9, 10 వ తరగతులలో చేరుటకు విద్యార్థులు దరఖాస్తులు 10—6—72 తేదినాటికి శ్రీ మేనేజరు గార్కి పంపవచ్చును. ఈ ఆశ్రమములో ఉచిత భోజన వసతి గలదు. షెడ్యూల్డు కులమునకు చెందిన విద్యార్థులకు స్టేట్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారు ఉచితముగా పుస్తకముల నిచ్చెదరు.

Dr. P. కృష్ణమోహనరావు
మేనేజర్ & కరస్పాండెంట్,
శ్రీ గాంధీ దీనబంధు ఆశ్రమము,
ఆమదాలవల్స, శ్రీకాకుళం (జిల్లా)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

పేలము నోటీసు

ఇందుమూలముగా రహస్యమందికి తెలియ జేయడమేమనగా, ఈ క్రింద కనబరచిన పని యంతా లోబడి, అనంతపురం డివిజన్ (పి డబ్ల్యు. డి) కి సంబంధించిన వాడబడిన, మరియు అవసరమైన పనిముట్లు 20—5—1972 వ తేదీ సాయంత్రము 3.00 గంటలకు (p.m.) అనంతపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారి ఆఫీసులో బహిరంగముగ వేలము చేయబడును.

షరతులు

1. వేలము అనంతపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారిచే నిర్వహింపబడును.
2. వేలము పాట పాడదలచినవారు షెడ్యూలులో కనబరచినమేరకు ధరావతు నగదు లేదా ఆమోదించిన డిపాజిటు చేయవలెను. ఈ మొత్తము కృతకృత్యులు కాని పాటదారులకు వేలము ముగిసిన తర్వాత వాపసు యివ్వబడును.
3. పాట ఏ కారణము చూపకయే తిరస్కరించుటకు అధికారులకు హక్కు కలదు.
4. పాట పాడినతర్వాత వాపసు తీసికొనుటకు వీలులేదు. ఏలాటి ఏర్పాటులు తొక్కుట తీసికొనబడ్డవి. పాట ముగిసిన తర్వాత సఫలుడైన పాటదారు రికార్డు పైన సంతకము చేయవలసి యుండును. అటువైన పాటదారు అన్ని షరతులకు అంగీకరించినట్లు పరిగణింపబడును.
5. పాట ముగిసిన పిదప సఫలుడైన పాటదారు పాటలో సగము నగదు రూపమున చెల్లించవలెను. అట్లుకాని ఎడల పనిముట్లు అతని బాధ్యతపై మరల వేలము చేయబడును. వేలము చీఫ్ ఇంజినీర్ వారి నిర్ణయమునకు లోబడి జరుపబడును. చీఫ్ ఇంజినీర్‌వారి నిర్ణయము ఈ వేలముకు సంబంధించిన అన్ని విషయములలోను ఖాయము. సఫలుడైన పాటదారుకు చీఫ్ ఇంజినీర్ వారి తుది నిర్ణయము తెలుపబడును. అట్లు తెలియజేయబడిన 15 దినములలో అతడు పూర్తి పాట మొత్తము మరియు అమ్మకం పన్ను వగైరా మొత్తములు చెల్లించి పనిముట్లను స్వాధీనపరచుకొనవచ్చును.
6. పనిముట్లు, ఉపకరణములు అరేంజి చేసిన రాట్లలో వేలము చేయబడును. తనకు కావలసిన పనిముట్లు సరి అట్లుగా ఏర్పరచుకొనుటకు పాటదార్లు అనుమతించబడరు.
7. వలయుదారు వేలము చేయబడు పనిముట్లను అనంతపురము సబ్ డివిజనల్ ఆఫీసర్ వారి స్టోర్ నందు ఆఫీసు పనిచేయు దినములలో 10—30 a.m. నుండి 1—00 p.m. మరియు 1—45 p.m. నుండి 5—00 p.m. గాలములో చూచుకొనవచ్చును.
8. ఇతరత్రా వివరములు కోరువారు ఎక్సిక్యూటివ్ ఇంజినీర్, P.W.D. అనంతపురము డివిజన్ నుండి ఆఫీసు పని చేయు దినములలో పొందవచ్చును.

షెడ్యూలు

క్రమ సంఖ్య	పేరేమి చేయబడు పనిముట్లు, వివరములు	పరిమాణము	ధరావతు
1.	కత్తులు —	36049	రు. 1,000/—
2.	రబ్బరు మెడ్డలు (భవన పని)	7887	రు. 500/—
3.	పారలు —	25201	రు. 1,000/—
4.	పంతాలు (ఇత్తడివి) —	234	రు. 500/—
5.	ఇత్తడి మూతలు —	285	రు. 100/—
6.	కత్తెళ్లు (సబ్ స్కైజులతో)	12864	రు. 100/—
7.	వివిధ సైజులలో తాపులలో తెంతయోలు	1668	రు. 100/—
8.	— డిటో — గుండ్రములు	1732	రు. 200/—
9.	కిట్టలు — —	13905	రు. 100/—
10.	పలకలు, తుమ్మెటలు, నకిసిపోవు కర్రలు (పాండీర్స్)	10000	రు. 200/—

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ P.W.D.
అనంతపురము డివిజను. అనంతపురము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

పనులకు, సరఫరాలకు వేరువేరుగా టెండరు ఫారములు—10 వారికి డ్రాయింగ్ ఫారము నుండి పాల అప్పుపట్టు కేంద్రములకు, ఉపకేంద్రములు, పాయింట్రములు, లారీలో పాలు రవాణా చేయుటకు కీలుచేయబడిన టెండర్లు తేది 9—5—72 మధ్యాహ్నము సా. 3—00 గంటల వరకు తీసికొనబడును.

టెండరు ఫారము, షరతులు ఒక సెట్టుకై పనిదినాలందు మేనేజరు వారి కార్యాలయము నుండి రూ. 5—15 పైసలు చెల్లించి, ఆఫీసు పని చేయు దినములలో ఆఫీసు పనిచేయు కాలమందు పొందవచ్చును.

టెండర్లు తేది 9—5—72 మధ్యాహ్నము సా. 3—30 లకు, టెండరుదార్లు సమక్షమున తెరువబడును. టెండర్లు నిలుపుచేయుటకుగాని, లేదా పాడిగించుటకు గాని, లేదా పూర్తిగా రద్దు చేయుటకుగాని తగిన సంతకము చేసిన వారికి పూర్తి అధికారము గలదు.

(సం) వి. రాజగోపాలరావు,
మేనేజరు, సమీకృత పాల సరఫరా పథకము,
విశాఖపట్టణము—10.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

కావలెను

అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో ఖాళీగా వున్నందు బ్యాండు కానిస్టేబిళ్ళను నియమించవలసియున్నది. దరఖాస్తుదార్లకు 30 సంవత్సరములు వయస్సు పూర్తి కాక యుండవలెను. వాద్యగాండ్రుగా రెండు సంవత్సరములు తక్కువగాగ అనుభవము, సైనిక దళము నందుగాని లేక మొదటి తరగతి సివిల్ బ్యాండు నందుగాని అనుభవము కలిగి యుండవలెను.

పై ఉద్యోగము కావలసిన అభ్యర్థులు తమ దరఖాస్తులను 25—5—72 వ తేదీలోపల ఆనంతపురము పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాలుగారికి పంపుకోవలయును.

(సం) కె. ఎస్. సలీ జానా,
డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,
ఆఫీస్ ఆఫ్ ది ఐ. జి. ఆఫ్ పోలీస్,
హైదరాబాదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(పశుసంవర్ధక శాఖ)

(రహదారులు మరియు భవనములు)

సూపరింటెండింగు ఇంజినీరువారి కార్యాలయం, జాతీయ రహదారుల సర్కిలు, గుంటూరు—4.

నెం. 306 ది 70 తేది 22/4/72

సీల్ టెండరు నోటీసు తేది: 28.1.72 కు నాలుగవ సవరణ

ఈ క్రింది నుదహరించిన పనికి ఈ క్రింది విధముగా మార్పుచేయబడినది:

1. జాతీయ రహదారి నెం. 9 పోలావరం, హైదరాబాద్, విజయవాడ రోడ్డు మీ. కి.మీ. 217 నుండి 252.6 వరకు (పైలు 52 నుండి 72 పైలేజి విజయవాడనుండి) గల శకటపు బాటను బలపరచుట. (వేడి మిశ్రమ పద్ధతి)

ఎ) టెండరు షెడ్యూలుల కొరకు దరఖాస్తులు తీసికొనుటకు గడువు 16.5.72 తేది సాయంత్రము 5—00 గంటల వరకు పొడిగించబడినది.

బి) టెండరు షెడ్యూలులు 20.5.72 తేది నుండి 26—5—72 తేది వరకు కాంట్రాక్టర్లకు లభ్యపడును.

సి) టెండర్లు తీసికొనుతేది 31—5—72 సాయంత్రము 3—00 గంటలకు పొడిగించబడినది. టెండర్లు అదేరోజు సాయంత్రము 3—30 గంటలకు తెరువబడును.

ఇతర విషయములలో పై నుదహరించిన సీల్ టెండరు నోటీసు ప్రకారము ఎట్టి మార్పు లేదు.

(సం) కె. యజ్ఞనారాయణ,
సూపరింటెండింగు ఇంజినీరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదారులు మరియు భవనములశాఖ

కడప సర్కిలు, కడప.

సీల్ టెండరు నోటీసు

నెం. 32/D3/71 తేది 4—3—72

సవరణ తేది: 18—4—72

ఈ క్రింద కనబరచిన కాంట్రాక్టు పనులకు గాను సీలువేసిన టెండర్లు తీసుకొనుటకు నిర్ణయించిన తేది 25—4—72 నుండి 18—5—72 కు పొడిగించబడింది.

టెండరు ఫారములను 12—5—72 నుండి 15—5—72 తేది వరకు యివ్వబడును. టెండరు ఫారముల కొరకు ఇతరులతో కూడిన దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది గాను 10—5—72 కు పొడిగించబడినది.

పైగా షరతులు అన్నియు యథావిధిగా యుండును.

1. దామాతిపల్లె—నాయనపల్లెరోడ్డు కి.మీ. 17.6 నుండి 28.8 (పై. 11/0 నుండి 18/0) వరకు అభివృద్ధి చేయుట.
2. దామాతిపల్లె—నాయనపల్లెరోడ్డు కి.మీ. 38.6 నుండి 48.3 (పై. 24/0 నుండి 30/0) వరకు అభివృద్ధి చేయుట.
3. దామాతిపల్లె—నాయనపల్లెరోడ్డు కి.మీ. 48.3 నుండి 58.5 (పై. 30/0 నుండి 36/4) వరకు అభివృద్ధి చేయుట.

జి. శ్రీనివాస మొదలి
సూపరింటెండింగు ఇంజినీరు,
(రహదార్లు మరియు భవనములు)
కడప సర్కిలు, కడప.

Printed and Published for Nageswara Rao Estates Pvt. Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vza. 75667 & 75226

ఏలూరు కాల్వకు మే 15 వరకు నీటిసరఫరా

ఏలూరు, మే 4 : ఏలూరుకాలువ క్రింది పల్లపు పొలాలకు నీటి సరఫరా నిమిత్తమై ఆయా గ్రామాల ప్రతినిధుల తోనూ, అధికారుల తోనూ హుజూరాబాదు డి. ఆఫీసరు ఇంజినీర్ శ్రీ [illegible] సూర్యనారాయణ నిన్న ఉదయం సమావేశమైనారు. ఆ ప్రతినిధులు కోర్కెలనుమన్నించి మే నెల 15 వరకు ఏలూరు కాలువకు నీరు సరఫరా చేసేందుకు వారు అంగీకరించారు. మే 15 నుండి జూన్ 15 వరకు కాలువ మూసి ఉంచి మరుమరుంలోఆయా గ్రామస్థుల సహకారముతో సుమారు 16 మైళ్ళ పొడవున ఏలూరు కాలువలో నాచు, బంగ్రు, తీసి వేయించుటకు కూడా వారు అంగీకరించారు. డాక్టరు వి. గోపాలకృష్ణయ్య, శ్రీ వి. మురళీకృష్ణల ఆధ్వర్యములో ఈ ప్రతినిధులు వారిని కలుసుకొన్నారు. తాత్కాలిక కలెక్టరు శ్రీ కె. సత్యనారాయణ భవళేశ్వరం బ్యారేజి కాంట్రాక్టింగ్ ఇంజినీర్ శ్రీ పి. వి. కృష్ణారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ కె. లక్ష్మణరావులు కూడా హాజరైనారు. (స్వ. వి.)

డాక్టర్లు గమనించవలసినవి

ఆల్టర్నేటివ్ సిస్టిక్ మెడిసిన్ (ప్రభుత్వ నిర్ణయము తో 15—5—72 నుండి 24.5.72 వరకు జరుగును. విద్యార్థులు నిర్ణయించబడినట్లుగా రూ. 75/—, ఇంగ్లీషు నుండి తెలుగు Translators కావలెను. మా మాసపత్రిక నెం. చందా రు. 6/— AMTC, 30, Nallappa Vathiar St. Madras-21 Phone: 53958

కావలెను

వి. ఆర్. సి. హైస్కూలు, అమీనాబాదు సత్తెనపల్లి తాలూకాయందు పనిచేయుటకు ఒక గ్రేడ్ I తెలుగు పండితుడు (పూర్తి అర్హతలుగల) కావలెను. దరఖాస్తులు కరస్పాండెంటుగారికి 20—5—72 లోపల పంపుకొనగలరు గుంటూరు డి. ఇ. ఓ. గారికి పంపవలెను. 25—5— 72 తేదీన తమ ఒరిజినల్ సరి ఫికెట్లతో కరస్పాండెంటుగారి ఎదుట హాజరుకావలసినది. ఇట్లు కరస్పాండెంటు

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పొట్లలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, పవిత్ర వార పత్రిక మరియు భారతి వారి స్వంత బాధ్యతపై విక్రయించు టకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు		జిల్లా
ఉండి	—	పశ్చిమగోదావరి
ప్రత్తిపాడు	—	గుంటూరు
టంగుటూరు	—	ఒంగోలు
కూచిపూడి	—	కృష్ణా

మేనేజరు, ఆంధ్రపత్రిక.

జ్యోతిష్యము

తమ, తమ అదృష్టం తెలుసుకొన గోరిన వారు ఒక కార్డుపై మీ పేరు, తండ్రి పేరు, ఒక పండుపేరు, సుమారు వయస్సు మీ సరిఅయిన అడ్రసు పంపితే, మీ వంశతరతరాలుగా వస్తున్న తేరగజ్యోతిష్య శాస్త్రము ప్రకారము వ్యాపారము, ఉద్యోగం, వ్యవహారములు, ఆరోగ్యం, వివాహం, సంతానం, స్త్రీ సుఖములు, లాటరీ, ధనఅదృష్టం విదేశములు దూరయాత్ర వగైరాలు, 12 నెలలకు కష్టనష్టములు వ్రాసి పి. పి. చేయబడును. ఛార్జీ రు. 2—40. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యం. భాకిం (బి.ఏ.), జ్యోతిష్య పండితులు, పొత్తూరు పేట, గుంటూరు—1. (ఎ. పి.)

పొదిలి గ్రామ పంచాయతి

(ప్రకాశం జిల్లా)

వేలము & టెండరు నోటీసు

Roc No 88/72 dated 1-5-1972

1972—73 సంవత్సరములకు పొదిలి గ్రామపంచాయతీఆదీనములోగల బజ్జుస్థానము, కూరగాయల మార్కెట్టు, బర్రదొడ్డి తేది. 1—6—1972నుండి 31—3—73 వరకు ఫీజు వసూలు చేసుకొను హక్కుమీద 1971—72 సంవత్సరములలో పంచాయితీ అధికారు చేయబడిన కంపోస్టు ఎరువు బహిరంగ వేలములు తేది. 19—5—1972 3 గంటలనుండియున్నూ, మరియు 1972—73 సంవత్సరములకు స్టేషనరీ సామానులు కైటింగ్ సామానులు, కిరసనాయిల్ సప్లయి చేయుటకుగూర్చి తే.19—5—1972 శుక్రవారము ఉదయం 11 గంటల వరకు పొదిలి గ్రామ పంచాయితీ ఆఫీసు ఆవరణములో సదరు పంచాయితీ కార్యనిర్వాహకోద్యోగి గారిచేగాని వారి లిఖితపూర్వకమైన అధికారము పొందిన వారిచేగాని టెండర్లు అందుకొనబడి అదే రోజు ఉ 11—15. లకు పాట పైన వారి ఎదుట తెరువబడును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం.) ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



హ్యూనగరంలో సైగాన్ సైనికుల స్వైరవిహారం

డబ్బు, తిండి లేక గృహదహనాలు, లూటీలు జరుపుతున్న పరిస్థితి

సైగాన్, మే 4 : క్వాంగ్‌త్రీ రాష్ట్రములోని నాన్సీ శతఘ్ని స్థావరం నుంచి దక్షిణ వియత్నాం ప్రభుత్వ దళాలు నిన్న ఉపసంహరించుకొని, హ్యూనగరం వేపుకు తిరోగమించాయి. క్వాంగ్‌త్రీ రాష్ట్రం నుంచి తరిమివేయబడిన ప్రభుత్వ మూడవ డివిజన్‌కు చెందిన సైనికులు ముటాలూనా ఏర్పడి తాగి తందనాలాడుతూ హ్యూనగరంలో ప్రవేశించి లూటీలు గ్రామ దహనాలు సాగిస్తున్నారని వారికి వాయుకుగంటూ తెలిసిన వార్తలు అందాయి. వేలాది మంది కాందిశీకులు హ్యూనగరం నుంచి పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారు.

"ఇక్కడ జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే నేను ఉత్తరాదికి చెందిన దక్షిణ వియత్నాంలో ఉన్నానో, దక్షిణాదికి చెందిన ఉత్తర వియత్నాంలో ఉన్నానో అర్థం కావడం లేదు" అని ఒక అమెరికన్ సలహాదారుడు వ్యాఖ్యానించారు.

నాన్సీ స్థావరంపై కమ్యూనిస్టు సేనలు టాంకులతో నిన్న దాడిచేశాయి. అక్కడ నుంచి సైగాన్ సేనల సహాయం 24 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఫాంగ్‌దాన్‌కు తరలించడం జరిగింది. తమస్థావరక స్థితిలో పున్న ఆయుధ ఇప్పుడు పూర్తిగా తీసుకొనలేక పోతున్నారని నాడు వేగం పెరిగిందని డాక్టర్లు ప్రకటించారు.

వియత్నామ్‌యుద్ధంలో జపాన్ ప్రత్యక్ష జోక్యం

అమెరికా ఒప్పుకోలు : జపాన్‌లో ప్రతిపక్షపార్టీల ఆగ్రహం

టోక్యో, మే 4: ప్రస్తుతం వియత్నామ్‌లో పెద్దఎత్తున జరుగుతున్న యుద్ధంలో జపాన్‌లో పున్న అమెరికా సైనిక స్థావరాలు ప్రత్యక్షంగా పాల్గొన్నవని టోక్యోలోని అమెరికా సైన్యాధికారులు నేడు ఒప్పుకున్నారు.

బారీ అమెరికన్ టాంకులను జపాన్‌లో మరమ్మతులేసి నౌకలలో వియత్నామ్‌కు పంపారని ఈ అధికారులు తెలియజేశారు.

జపాన్ ప్రభుత్వ వర్గాలవారు ఈ వ్యవహారాన్ని, దీని ప్రాధాన్యాన్ని తక్కువచేసి చూపడానికి ప్రయత్నించారు.

వియత్నామ్ యుద్ధంలో జపాన్ నేరుగా పాల్గొన్నదన్న వార్తలు రాగానే జపాన్‌లోని ప్రతిపక్షాలవారు కోపోద్రిక్తులయ్యారు.

దెబ్బతిన్న అమెరికన్ టాంకులను జపాన్ మరమ్మతులేసి తిరిగి వియత్నామ్ యుద్ధ రంగానికే పంపుతున్నదన్న వార్తలు దూరంగా సైగాన్‌నుంచి వచ్చాయి. కాని టోక్యోలోని అమెరికా సైనిక కార్యాలయం వారు ఈ వార్తలను ఖండిస్తూ వివరాలు వెల్లడించిన తర్వాత అమెరికన్ పత్రికలు ప్రకటించాయి. అప్పుడు జపాన్ పత్రికలు కూడా ఈ వార్తలను ప్రచురించాయి.

శ్రీలంక ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం ఓటమి

కొలంబో, మే 4 : శ్రీలంక ప్రభుత్వంపై నిన్న పార్లమెంటులో ప్రతిపక్షపైన యునైటెడ్ నేషనల్‌పార్టీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం వోడిపోయింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా నొక్కుతూ వోట్లు, ప్రతికూలంగా 103 వోట్లు వచ్చాయి.

ఈ తీర్మానంపై చర్చ జరిగిన సందర్భంలో ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే మాట్లాడుతూ దేశంలో శిరోగణాలు సర్వసత్తాక నుంచి అత్యవసర నిబంధనలను ప్రభుత్వం కొనసాగించడం తప్పనిసరి అయినదని, తీయబాటు శక్తులను ఇంకా పూర్తిగా అణచివేయలేదని చెప్పారు.

అత్యవసర పరిస్థితి అమలుకానికి వించి ఒక్కటిగూడా వుంచబోమని ఆమె హామీ యిచ్చారు.

తిరుగుబాటుదారుల కార్యకలాపాలు ఇటీవల సాధారణీకరించినప్పటికి భద్రతా చర్యలు తొలగించడం జరుగుతుందనీ, పరిస్థితి అదుపులోనే వున్నదని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

గత యేడాదిలో జరిగిన తిరుగుబాటుకు సి. ఐ. ఎ ప్రోత్సాహం వుంది వుంటుందని ఆర్థికమంత్రి డాక్టర్ ఎన్. ఎమ్. పెరేరా ఇటీవల ఒక ప్రకటన చేశారని, ఇది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని. ప్రభుత్వ అభిప్రాయం కాదని ప్రధాని చెప్పారు.

యాస్గిక్ ప్రమాదస్థితి :

అహమ్మదాబాదు, మే 4: ఆరోగ్యంగా వున్న మనిషిగుణాలతో నాయకుడు శ్రీ శంకర్ లాల్ యాస్గిక్ పరిస్థితి నేడు పరిణతిగా క్షీణించింది. అస్థిరక స్థితిలో వున్న ఆయన ఇప్పుడు పూపిరి తీసుకోవలేక పోతున్నారని నాడి వేగం పెరిగిందని డాక్టర్లు ప్రకటించారు.

స్థానిక వనర్ల ఆధారంగా కొత్త పరిశ్రమల స్థాపన

కాకినాడ సభలో శ్రీ వెంగళరావు సూచన

కాకినాడ, మే 4 : ఆయా జిల్లాలలో లభించే మిడి పదార్థాల ప్రాతిపదికపై పరిశ్రమలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి శ్రీ జలగం వెంగళరావు చెప్పారు.

నేడిక్కడ జరిగిన తూర్పుగోదావరిజిల్లా పరిశ్రమదారుల సమావేశానికి అయన ప్రారంభోపన్యాసం చేస్తూ పంపిణీలు బ్యాంకులలోను, ఇచ్చుపెట్టెలలోను డబ్బు దాచుకోవాలన్న దృక్పథాన్ని విడనాడి, పరిశ్రమల స్థాపనకై ముందుకు రావాలని ఈ విషయంలో హర్యానా, పంజాబ్ రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

పంజాబ్, హర్యానాలలో రైతులు తమ దృష్టిని పరిశ్రమల వైపు కేంద్రీకరించారని తమ రాష్ట్రాలను సుసంపన్నం చేశారని, అనేక మందికి ఉద్యోగావకాశాలు కలిగించారని ఆయన తెలిపారు.

విద్యావంతులైన యువకులకు స్వీయోపాధి కలిగించే పథకం ఈ జిల్లాలో ప్రవేశపెట్టడం పట్ల మంత్రి హర్షం తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పరిశ్రమలు ప్రారంభించడానికి భారత ప్రభుత్వం 76 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, హైదరాబాద్, విశాఖలలో పరిశ్రమలను కేంద్రీకరించడానికి బదులు జిల్లాలకు వికేంద్రీకరించాలని ప్రధాన మంత్రి సలహా యిచ్చారని ఆయన చెప్పారు.

ఉప్పు, తాటిసార పరిశ్రమల ప్రాతిపదికపై కాకినాడలో సముద్ర గర్భంలో చేపల వేటకు చెందిన పరిశ్రమలను వెంకట్నవన్నున్నారు. అందరూ ఆర్కిటెక్ట్, స్టెయిన్ లెస్ స్టీల్ పరిశ్రమలను ప్రారంభించడానికి తాను వ్యతిరేకిస్తని మంత్రి అన్నారు.

ఇస్మాయిల్ ప్రసంగం

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ, నష్టపోవడం ద్వారా దేశం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి అవుతున్నందున గరిబి హటావో కార్యక్రమాన్ని సఫలం చేయడానికి పరిశ్రమలను అభివృద్ధి చేయ ఎలసిన సమయం వచ్చినదని, విద్యావంతులైన నిరుద్యోగులకు, ఇతరులకు ఉపాధి కలిగించడానికి పరిశ్రమలు కావాలని, తమిళనాడును ఆదర్శంగా తీసుకుని మన రాష్ట్రంలో లఘు పరిశ్రమలు శీఘ్రంగా అభివృద్ధి చెందడానికై నిబంధనలను ప్రభుత్వం వెంటనే సడలించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధిలో పరిశ్రమల మంత్రి మూడనజట్టాన్ని ప్రారంభించగలరని, మద్రాసుకు చెందిన వెంకట్రామన్ పవర్ కీర్తి ప్రతిష్ఠలు సంపాదించ గలరని తాను ఆశిస్తున్నానని శ్రీ ఇస్మాయిల్ అన్నారు.

కాకినాడలో పిఠాపురం రోడ్డుపై నంద ఎకరాల స్థలంలో కొత్త పరిశ్రమలను స్థాపించుకొనడానికి మంత్రి శ్రీ వెంగళరావు అంగీకరించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య సదస్యులకు స్వాగతమిచ్చిన సందర్భంలోమాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లాలో రు. 12.59 కోట్ల పెట్టుబడి గల 11 పరిశ్రమలు ఉన్నవని, వీటిలో 5640 మంది ఉద్యోగులు, పనివారు కలరని, రు 27.40 కోట్ల పెట్

దక్షిణ వియత్నాంలో ఇద్దరు సైనికాధికారుల తొలగింపు

సైగాన్, మే 4 : బుందుకు చొచ్చుకు వస్తున్న కమ్యూనిస్టు దళాలకు కూడ్రీకి ఉత్తరాదిన తుది రక్షణ శ్రేణి వలెనున్న ఒక జనరల్‌పై దర్యాప్తుకు ఉత్తరవులు జారీచేసి ఒక జనరల్‌పై దర్యాప్తుకు దక్షిణ వియత్నాం అధ్యక్షుడు గుయాన్ వాన్‌థియూ ఉత్తర్వు చేశారు. ఇద్దరు జనరల్స్‌ను తొలగించారు.

థ్రెట్టెనింట్ జనరల్ హువాంగ్ సెన్‌లాను, బ్రిగేడియర్ జనరల్ పువాన్ గైలను అధ్యక్షుడు నేను తొలగించారని దక్షిణ వియత్నాం రక్షణ మంత్రిత్వశాఖ నేడు వెల్లడించింది. విశ్వయాన్ని తెలియజేస్తూ అధ్యక్షుని కార్యాలయం నుండి మంత్రిత్వ శాఖవారు సమాచారాన్ని టెలిటైప్ ద్వారా తెలియజేశారు.

థ్రెట్టెనింట్ జనరల్ లాపు బదులు థ్రెట్టెనింట్ జనరల్ నాగ్‌క్వాంగ్‌ట్రేంగ్‌ను నియమించారు. మెకాంగ్‌డెల్టాలో ప్రభుత్వ కమాండర్‌గా పని చేశారు. అయిదు డివిజన్లకు బాధ్యత వహించిన వ్యక్తి.

21వ డివిజన్ కమాండర్ మేజర్ జనరల్ గుయవిన్‌ను బ్రేంగ్‌స్థానే తాత్కాలికంగా నియమించారు.

మార్చి 30 నుండి కమ్యూనిస్టుల పనిందుడుగు చేయడం ప్రారంభమైన తరువాత ఈ మార్పులు మొదలైనవి. దక్షిణ వియత్నాం క్వాంగ్‌ట్రి, థిన్‌థిన్‌లో మూడవ వంతుకల్లా ప్రధాన కేంద్రాలు 15, 40కి పైగా స్థావరాలను దక్షిణ వియత్నాం పోగొట్టుకున్నది.

క్వాంగ్‌ట్రి రాష్ట్రంలో ఉత్తరంగా గల దక్షిణ శ్రేణిలో వెనుకకు ఉత్తర వియత్నాందళాలు ముందుకు పోగలిగాయి. పరిణామంగా దక్షిణ వియత్నాం అధ్యక్షుడు అక్కడి ఆధిపత్యం వహిస్తున్న ఇద్దరు జనరల్స్‌ను తొలగించారు. జనరల్ గైనిపై దర్యాప్తు విధించారని సైనిక ప్రతినిధి తెలియజేశారు. అయితే అదున కాడ తెలియ రాలేదు.

పాక్‌లో బెంగాలీల తరలింపునకు భుట్టో సుముఖత

ఢాకా, మే 4: పాకిస్తాన్‌లో నివసిస్తున్న బెంగాలీలు బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లాలని పాక్ అధ్యక్షుడు భుట్టో ఇప్పుడు అభిప్రాయపడుతున్నారు.

అదే సమయంలో పాక్ యుద్ధఖయిదీల గురించి ఆయన ఆందోళన పడుతున్నారు. యుద్ధ ఖయిదీలు పాకిస్తాన్‌కు తిరిగి రావాలి కూడా ఆయన భావిస్తున్నారు.

ఇటీవల కరాచీలో భుట్టోను కలుసుకుని సంభాషణలు జరిపిన బ్రిటిష్ ప్రతినిధివర్గ సభ్యులు శ్రీ డేవిడ్‌యూవాల్స్ విన్న విలేకరులతో మాట్లాడుతూ పై విషయాలు చెప్పారు.

శ్రీ యూవాల్స్ మొన్న బంగ్లా ప్రధాని షేక్‌ముజిబుర్ రెహమాన్‌ను కలుసుకున్నప్పుడు బెంగాలీలు బంగ్లాదేశ్‌కు, బీహారీ ముస్లింలను పాకిస్తాన్‌కు బదిలీ చేసే సమస్యపై తాను భుట్టోతో జరిపిన సంభాషణలు గురించి వివరించారు.

పాకిస్తాన్‌లో వున్న వాళ్లను లక్షల మంది బెంగాలీలను బంగ్లాదేశ్‌కు వెంటనే తిరిగి పంపివేయ తాను భుట్టోతో చెప్పానని శ్రీ యూవాల్స్ పేర్కొన్నారు. అయితే పాక్ యుద్ధ ఖయిదీల బదలాయింపు సమస్యను పాక్‌లోని బెంగాలీల బదిలీతో ముడి పెడుతున్నందున ఈ విషయం ఇప్పటికప్పుడే తేలుతుందని తాను భావించడం లేదని ఆయన అన్నారు

బంగ్లాదేశ్‌లో అక్కడ సంఖ్యలోనే బెంగాలీయేతరులు వున్న విషయాన్ని భుట్టో ఇంగితరించారని, కాని వారినందరినీ ఒకే సారి పాకిస్తాన్‌కు రప్పించితే గృహ వసతి ఉపాధి కల్పన వంటి సమస్యలు ఉత్పన్నం కాగలవని అయన భావిస్తున్నారని యూవాల్స్ చెప్పారు.

జపాన్ రాజ్యాంగాన్ని మార్చడానికి ఉద్యమం

కొత్త సంస్థ ఏర్పాటు

టోక్యో, మే 4 : జపాన్‌లోని పాలక పక్షమైన లిబరల్ డెమొక్రాటిక్ పార్టీలోని సీనియర్ సభ్యులు, జపాన్ రాజ్యాంగాన్ని తిరిగి వ్రాయడం కోసం ఒక శక్తిమంతమైన సంస్థను నిన్న స్థాపించారు. పలువురు ప్రముఖ రాజకీయవేత్తలు, ప్రజా సంస్థల నాయకులు ఈ సంస్థకు మద్దతు ప్రకటించారు.

ప్రధాని ఇసాకోసాటో సోదరుడు, మాజీ ప్రధాని అయిన నొబుసూకేకిషి ఈ సంస్థ ప్రారంభోత్సవమునకు అధ్యక్షత వహించారు. ప్రస్తుతపు శాంతి రాజ్యాంగాన్ని వ్యతిరేకించే ఉద్యమానికి వీరు నాయకత్వం వహిస్తున్నారు.

బొంబాయిలో సినీ కళాకారుల ఇండ్లపై ఇన్‌కంటాక్సు వారి దాడి

బొంబాయి, మే 4 : పన్నులు ఎగ్గొట్టారన్న ఆరోపణపై బొంబాయిలోని ఇన్‌కంటాక్సు శాఖ వారు కనీసం పదిమంది ప్రముఖ సినీ కళాకారులు, ఫిల్మ్‌నిర్మాతల స్థావరాలపైన, కార్యాలయాలపైన నిన్న దాడి చేశారు.

దాడులకు సంబంధించిన వివరాలను సినీ కళాకారులు, ప్రొడ్యూసర్ల పేర్లను తెలియ తెలియజాలకపోయినా ఇన్‌కంటాక్సు శాఖ వారు ఇప్పుడు వదలలేదు.

ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళికలకు ప్రణాళికా సంఘం తోడ్పాటు

రాయలసీమసహా వెనుకబడ్డ ప్రాంతాలకు సహాయంపై లోక్‌సభలో మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, మే 4 :

ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, ఇతర వెనుకబడిన ప్రాంతాలకు ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపిన తర్వాత, వాటిని ప్రణాళికా సంఘం తగు చర్య తీసుకొనగలదని కేంద్ర ప్రణాళికా శాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్‌ధారియా నిన్న లోక్‌సభలో తెలిపారు.

శ్రీ కె. కోదండరామిరెడ్డి ప్రశ్నకు వ్రాత పూర్వకంగా సమాధానంలో ఆయన పై విధంగా చెప్పారు

రాయలసీమకు, రాష్ట్రంలోని ఇతర వెనుకబడిన ప్రాంతాలకు ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసేందుకు ఉద్దేశించిన పరిశీలనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిందని ఆయన అన్నారు. ప్రణాళికా సంఘం కూడా ఈ పరిశోధనతో సహకరిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతీయ ప్రణాళికలను తయారు చేసిన తర్వాత ప్రణాళికా సంఘం పరిశీలనకు పంపడం జరుగుతుందని ఆయన అన్నారు.

శ్రీ పి. నరసింహారెడ్డి ప్రశ్నకు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖామంత్రి శ్రీ బహుగుణ సమాధానమిస్తూ, బొంబాయి— మద్రాసు— త్రివేండ్రం మైక్రోవేవ్ పథకం పని పూర్తి అయిందని చెప్పారు. ఈ మార్గాలకు దేశీయంగా మైక్రోవేవ్ పరికరాల ఉత్పత్తికి కొంతకాలం పడుతుందని, అందువల్ల వాటి దిగుమతులకు గల అవకాశాలను గురించి ఈ విషయమై విదేశీ సంస్థ సహకారానికి సంబంధించిన ప్రతిపాదనను గురించి పరిశీలించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్‌లో 20 కిలో మీటర్ల దూరంలో వున్న జనమాపాలెం, ఆలగెంద, ఇరాలపోలి చిన్న ఆటో ఎక్స్‌ప్రెస్‌లను పక్కన కలించే ప్రతిపాదన లేదని ఆయన తెలిపారు.

శ్రీ పై. ఎల్. మండల్ ప్రశ్నకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సమాధానమిస్తూ కల్పకం అణువిద్యుత్ ప్రాజెక్టు మొదటి విభాగం 1975 లోను, రెండవ విభాగం మరొక సంవత్సరం తర్వాత ఉత్పత్తి ప్రారంభించగలదని, ఈ ప్రాజెక్టు నిర్మాణం అనుకున్న విధంగా సాగుతోందని చెప్పారు. ఈ రెండు విభాగాలకు మొత్తం 148 కోట్ల రూపాయలు వ్యయం కాగలదని అంచనా వేయబడినట్లు ఆమె తెలిపారు.

—:o:—

యు. పి. విధాన పరిషత్ ఎన్నికలు: 9మంది కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు

లక్నో, మే 4: ఉత్తరప్రదేశ్ విధాన పరిషత్‌కు జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నిన్న తన 9 స్థానాలను గెలుచుకున్నది. బి. కె. డి. ఒక స్థానం స్వతంత్ర పార్టీ పరంగా సీటు గెలుచుకున్నది.

ఉత్తరప్రదేశ్ స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ హరికృష్ణ శ్రీవాస్తవ ఎన్నిక కావడం ఆశ్చర్యకరం. 426 మంది సభ్యులు గల యు. పి. విధాన సభలో స్వతంత్ర పార్టీ సభ్యులు ఇద్దరు మాత్రమే.

విధానసభ నియోజకవర్గం నుండి విధాన పరిషత్‌కు నేడు ఎన్నికైన 13 మంది సభ్యులలో జనసంఘ సభ్యులు ఒకరు, సంస్థా కాంగ్రెసు సభ్యుడు ఒకరు వున్నారు.

ఈ 13 స్థానాలకు 21 మంది పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులు 9 మంది, సంస్థా కాంగ్రెస్ తరపున అర్జున బి. కె. డి. ఇద్దరు, జనసంఘ ఇద్దరు, పౌరహిత్య పార్టీ ఒకరు, ఇండిపెండెంట్ ఒకరు, సంస్థా కాంగ్రెస్ తిరుగుబాటు దారులు ఇద్దరు, ఒక బి. కె. డి. తిరుగుబాటుదారుడు పోటీచేశారు.

కాంగ్రెస్ పోటీ చేసిన 9 స్థానాలను గెలుచుకున్నా మొత్తం ఈ 282 మంది ఎం. ఎల్. ఎ. ల మద్దతు పూర్తిగా పొందినట్లు కనిపించడం లేదు.

267 మంది పార్టీ ఎం. ఎల్. ఎ ల మాత్రమే అధికారికంగా ఎన్నికలలో పోటీ చేశారు.

ఉత్తర ప్రదేశ్ సమాచార శాఖ మంత్రి శ్రీ ఎ. డి. టాండన్ నేడు విధానసభ నియోజక వర్గం నుండి రాష్ట్ర విధాన పరిషత్‌కు ఎన్నికైనారు. ఆయనకు 34 మొదటి వోట్లు వచ్చినవి.

పూనా యూనివర్శిటీకి కొత్త ఉపాధ్యక్షుని నియామకం

బొంబాయి, మే 4: మహారాష్ట్ర గవర్నర్ నేడు జారీ చేసిన ఒక ఆర్డినెన్స్ ద్వారా పూనా విశ్వవిద్యాలయం పాలక మండలిని రద్దు చేసి శ్రీ జి. ఎస్. మహాజనిని తాత్కాలిక ఉపాధ్యక్షునిగా నియమించారు.

ఉపాధ్యక్షుడు, విద్యాశాఖ డైరెక్టర్, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ సభ్యులుగా కొత్త పాలక మండలిని కూడా గవర్నర్ నియమించారు.

ఉపాధ్యక్షుడు శ్రీ బి. సి. ఆప్టే, రాజీనామాను గవర్నర్ శ్రీ జంగ్ ఆమోదించారు.

సుస్థిర శాంతి సాధనకు పాక్, భారత్ అధినాయక సభ కృషి

న్యూఢిల్లీ, మే 4 భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో సుదీర్ఘ మరుగునున్న అధినాయక సభవిజయం ఈ అధినాయక సభ జరిగే లోపల ఏర్పడే పరిణామాలు, అంతరంగికంగా భుట్టో ఎదుర్కొనే ఒత్తిడులపై ఆధారపడి వుంటుందని ఇక్కడి విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

తన పదవి ముందు సుస్థిరం అయేటట్లు చూసుకొనడం శ్రీ భుట్టో ప్రధానమైన కర్తవ్యమని, భారత ఉపఖండంలో సుస్థిర శాంతివల్ల తాను లబ్ధిపొగలనని ఆయన భావిస్తే అందుకు ఆయన కృషి చేయగలరని ఈ వర్గాల వారన్నారు.

భారత—పాకిస్తాన్ ప్రత్యేక దూతల మధ్య ప్రాథమిక చర్చలు విజయవంతమైనాయి. ఉపఖండంలో సుస్థిర శాంతి సాధించాలని వారు అంగీకరించారు.

కాని సుస్థిర శాంతిని సాధించగల అంశాలేవంటే అవు విషయం అధినాయకుడు సభలోనే చర్చించవలసి వున్నది.

ఆయుధాలపై వ్యయం తగ్గించేందుకు సూత్రం రూపొందించడం ఎత్తివేయరంగంలో ఉభయదేశాల సైనిక బలాల సంఖ్య తగ్గించడం ఉపఖండంలో సుస్థిర శాంతి ఏర్పడానికి దోహదపడే అంశాలలో ఒకటని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

భారత్‌కు సంబంధించినంతవరకు ఉపఖండంలో సుస్థిర శాంతి సాధనకు పక్షపాతి రంగంలో ఉద్రిక్తత తగ్గడం అవసరమని భావించడం జరుగుతున్నది.

శ్రీ భుట్టో ఏమైనా పూర్తిగా ఆలోచనలు తున్నారా అంతరంగికంగానైనా, విదేశాల నుంచిగాని ఆయన ఏమైనా ఒత్తిడి గురవుతున్నారా అన్న విషయం తెలుసుకోవడం శ్రీ థర్ పాకిస్తాన్ పర్యటన లక్ష్యం.

ప్రధాని, విదేశీ వ్యవహారాల మంత్రుల పూర్తి నిర్వాసాన్ని చూరగొని, మంత్రివర్గం విదేశీ వ్యవహారాల సంఘం వారు చెప్పినదంతా తెలుసుకుని శ్రీథర్ వెళ్ళి ఉన్నారు. ఆయనకు ప్రతిష్టంభనను తొలగించి పాకిస్తాన్ అభిప్రాయాన్ని తెలుసుకొనగలిగారని అభిప్రాయపడ్డారు. శ్రీ భుట్టోతో శ్రీథర్ సమావేశం ప్రత్యేకించి ప్రయోజనకరమైనదని వారు పేర్కొంటున్నారు.

యుద్ధ కైదీల విషయమై షేక్‌ముజిబుర్ రహమాన్ వైఖరిని తాను మార్చు చేయడానికి ఏదో ఒక నారడి వంటి విధానం అవలంబిస్తారన్న పూహాగానాన్ని అభిజ్ఞవర్గాలవారు త్రోసిపుచ్చారు.

తూర్పు రంగంలో లొంగిపోయిన యుద్ధ కైదీలకు సంబంధించిన చర్చలలో బంగ్లాదేశ్‌కు సంబంధం ఉండాలన్నదే భారత్ వైఖరి ఈ విషయమై భారత్ గట్టిగా ఉంది.

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించనిదే ఎలాంటి చర్చలలోను తాము పాల్గొనే ప్రసక్తి లేదని షేక్‌ముజిబుర్‌రెహమాన్ విస్పష్టంగా తెలియజేసి వున్నారు.

శ్రీ థర్ తిరిగి వచ్చిన తరువాత కాక పాకిస్తాన్‌తో చర్చలు జరుపుతున్నప్పుడే చర్చల విషయం బంగ్లాదేశ్‌కు పూర్తిగా తెలియ జేశారు. ఉభయదేశాల అభిప్రాయాలు ఒకటిగానే ఉన్నాయి. పాకిస్తాన్‌లో చర్చలు జరుపాలని బంగ్లాదేశ్ వేగిరపడడం లేదు.

యుద్ధ కైదీల వూర్తికి సంబంధించిన చర్చలలో కొత్తదేశం పాల్గొనడానికి వీలుగా బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించాలన్నది పాకిస్తాన్ ప్రయోజనం దృష్ట్యానే.

బంగ్లాదేశ్‌ను గుర్తించనవసరంలేదనే త్వరలోనే ఇతర దేశాల పత్రికీ శ్రీ భుట్టోపై పురుటుందనినభిజ్ఞవర్గాలవారువిశ్వసిస్తున్నారు.

లాటిన్ అమెరికా దేశాలు నిన్న బంగ్లాదేశ్‌ను గుర్తించడం ప్రముఖమైన అంశంగా పేర్కొనబడు తున్నది. పాకిస్తాన్‌తో సంప్రతింపులు జరిపిన పంజాబ్ ప్రదేశాలకు భారత్ తెలియ జేసింది.

ఇక పరిణామాలు సాగుతుండగా కాబుల్ విరమణ శ్రేణిని ఉల్లంఘించారని సమితిలో పాకిస్తాన్ ఫిర్యాదులు చేసింది.

రాజకీయపరమైన చర్చలు జరుగుతున్నాయని భావనలో పాకిస్తాన్ జరుపుతున్న ఉల్లంఘనలను భారత్ నిష్పక్షపాతంగా పరిశీలించాలని పరిశీలకులు భావిస్తున్నారు.

పరిశ్రమల అభివృద్ధిలో బ్యాంకుల కీలక పాత్ర

శ్రీ జలగం వెంగళరావు వివరణ

విజయవాడ, మే 4 : నిన్న పరిశ్రమల అభివృద్ధిలో బ్యాంకులు కీలకమైన పాత్ర వున్నది. ఇటీవలి పరిణామాలతో పోల్చి చూస్తే యిప్పుడు బ్యాంకులు పరిశ్రమలు ఎలా లోపడం చేస్తున్నాయి అని పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు బ్యాంకర్ల క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

సమావేశానికి శ్రీ పై. బాలాజీరావు అధ్యక్షత వహించారు. క్లబ్ కార్యదర్శి శ్రీ పి. పాణి, హరిబాబుతోరావు స్వాగతం చెప్పారు. శ్రీ వెంగళరావు తన ప్రసంగంలో చెబుతూ అన్నారు: "మన రాష్ట్రంలో 14 జిల్లాలను పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి వున్నాము. ఈ జిల్లాలకు సరిహద్దులను తీసుకుపోవలసిన అవసరం కలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కూడా ఎంతో కుతూహలాన్ని ప్రదర్శించారు. నేడు అన్ని సమస్యలకన్నా అందరికీ సక్రమైన పద్ధతిలో ప్రయోజనకరంగా సమస్య విద్యావంతులైన నిరుద్యోగుల సమస్య. దీనిని వెంటనే పరిష్కరించాలి అంటే చిన్న పరిశ్రమల అభివృద్ధి చేయాలి. విజయవాడ పట్టణం హైదరాబాద్ విశాఖపట్నాల తరువాత పారిశ్రామికంగా పెద్ద నగరం. అక్కడ పెద్ద పరిశ్రమలకు అవకాశాలున్నాయి. సమావేశంలో స్థానిక శాసన సభ్యులు శ్రీ దమ్మాలపాటి రామారావు, పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ రాజు కూడా ప్రసంగించారు.

ముఖ్య పరిశ్రమలకు విద్యుత్ సరఫరా

కర్నూలు, మే 4: రాష్ట్రంలో అత్యవసర పరిశ్రమలకు, ఎగుమతుల ప్రాధాన్యత కల పరిశ్రమలకు విద్యుత్ సరఫరా చేయటానికి రాష్ట్ర విద్యుత్ మంత్రి శ్రీమతి జయప్రద అంగీకరించినట్లు ఆహోబిలం మాజీ శాసనసభ్యుడు పారిశ్రామికవేత్త శ్రీ తమ్మయ్య శెట్టి హైదరాబాద్‌నుంచి తిరిగి వచ్చాక విలేకరులకు తెలియజేశారు. (స్వ. వి.)

శ్రీ ఎన్. కె. సోమణి స్వతంత్రపార్టీకి రాజీనామా

బొంబాయి, మే 4: శ్రీ ఎన్. కె. సోమణి పారిశ్రామికవేత్త, మాజీ —మధ్యంతర్పార్టీ ఎం. పి. తాను స్వతంత్ర పార్టీనుంచి రాజీనామా చేస్తున్నట్లు నేడు ప్రకటించారు. ఈ పార్టీ భూసంస్కరణలను వ్యతిరేకించిందన్నారు ఆయన నిరసించారు. శ్రీ లారెన్ జె. పా అనే పారిశ్రామికవేత్త మాజీ ఎం. పి. కూడా ఈ మధ్యనే రాజీనామా చేశారు.

శ్రీ కవ్వాయ్‌పై సస్పెన్షన్ తొలగింపు

న్యూఢిల్లీ, మే 4: నలభై మంది నిరసన సభ్యులు ఎర్ర అనంతరం జనసంఘ్ సభ్యుడు శ్రీ హెచ్.సి. కవ్వాయ్ పై సస్పెన్షన్ ఉత్తర్వును లోక్‌సభవారు తొలగించారు. అధికార పక్ష వైఖరిని చర్చ సందర్భంగా ప్రతిపక్షాల వారు విమర్శించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ శశిభూషణ్ తో వాగ్వివాదానికి శ్రీ కవ్వాయ్ దిగిన ఫలితంగా ఆయనను సభ నుంచి మూడు రోజులు సస్పెండ్ చేస్తూ మొన్న ఉత్తర్వు చేయడం జరిగింది.

శ్రీ కవ్వాయ్‌పై సస్పెన్షన్ ఉత్తర్వు తొలగించిన కొద్ది క్షణాలలోనే ఆయన సభలో కోరం ఉన్నదా అని సవాల్ చేశారు. ఫలహారాలకు, భోజనాలకు వెళ్ళిన సభ్యులు గబ గబ తిరిగి సభకు హాజరు కావలసి వచ్చింది. లంచ్ విరామకాలం అంతా సభ సమావేశాలు జరిగాయి. కోరం పిలుపు నిర్దాక్షిణ్యమైనదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ అన్నారు.

డి. ఎం. కె. సభ్యుడు శ్రీ ఎరా సెజియన్, శ్రీ జి. విశ్వనాథన్‌లు ప్రతిపాదించిన తీర్మానం ఫలితంగా శ్రీ కవ్వాయ్‌పై గల సస్పెన్షన్ ఉత్తర్వు రద్దయింది.

పంచాయతీరాజ్ సమస్యల పరిష్కారానికి కృషి

ఆరు సర్కార్ జిల్లాల పరిషత్ అధ్యక్షుల సమావేశంలో శ్రీ పి. ఎల్. శివరావ్ ఉద్ఘాటన

(స్వకీయ విలేకరి)

విశాఖపట్నం, మే 4 : పంచాయతీరాజ్య వ్యవస్థను రద్దు చేయమనడం ధర్మంకాదని పంచాయితీరాజ్య కార్యదర్శి, కమిషనర్ శ్రీ పి. ఎల్. శివరావ్ విన్న వించుకుంటూ పేర్కొన్నారు. పంచాయితీరాజ్య వ్యవస్థ ఉన్నంగా పని చేయడానికి ప్రభుత్వం వివిధంగా సహకరించగలిగినదే పరిశీలించడానికి ఆ ధికారుల సహకారాన్ని కోరడానికి సర్కార్ ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిషత్ అధ్యక్షుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. నిన్న సాయంత్రం జరిగిన చర్చలలో ఆయన పాల్గొన్నారు. ఇంజనీరింగ్ ఆర్థిక, పరిపాలనా సంబంధమైనవి మూడు రకముల సమస్యలుగా శ్రీ శివరావ్ అభివర్ణించారు.

ఈ మూడు సమస్యలను చర్చించేటప్పుడు నిర్మాణాత్మకమైన నిర్ణయాన్ని చేసే పద్ధతులలోను ప్రభుత్వం వనరుల సమస్యను జిల్లా పరిషత్ అధ్యక్షులు గుర్తుంచుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు.

85 కోట్ల రూపాయల వోవర్ డ్రాఫ్టు సమస్యను కూడా దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలోను అధిగమించడానికి నిలబడేన్నారు. ఉన్న వనరులనుపరిచి సమాధానం చేయాలని, వోవర్ డ్రాఫ్టును పెంచరాదని అన్నారు. వాస్తవికమైన విధంగా అనేకమైన పంచాయితీ సమస్యల పరిష్కారానికి చైతన్యవంతమైన దృక్పథం కావాలన్నారు. ఇంజనీరింగ్ సమస్యను ప్రస్తావిస్తూ పనులు జరుగుతున్నప్పుడు అప్పుడప్పుడు అనేక రిపైజ్డ్ అంచనాలు ఎందుకు వస్తాయన్న అశ్చర్యాన్ని ఆయన వ్యక్తపరచారు.

ఈ రిపైజ్డ్ అంచనాలు ఉన్న అర్థిక వనరులను మించి ఉంటున్నాయన్నారు. కొన్ని సందర్భాలలో పనులు పూర్తి కావడం లేదని కూడా శ్రీ శివరావ్ అన్నారు.

పరిపాలనా సంబంధమైన చిక్కులను ప్రస్తావిస్తూ, కార్యకలాపాలలో అనధికారులు భాగస్వాములు కావాలన్నారు.

ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా విదాలాలు నిలువుదల చేసే పద్ధతి లేదని శ్రీ శివరావ్ అన్నారు. ప్రతి అంశం దాని మంచి చెడులను బట్టి నిర్ణయించడం జరుగుతుంది. సంతృప్తి కలుగ చేయాలన్నదే ప్రభుత్వం దృక్పథం. పంచాయితీలకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగినా పరోక్ష ఎన్నికలు జరిగినా నిరాశాలు నిలువుదల చేయడం జరుగుతున్నదన్నారు. నిర్వాచనం స్థిర, స్థిరాలలైన సిబ్బందికైన చర్య తీసుకుంటారు.

రెవిన్యూ సిబ్బంది పంచాయితీ రాజ్య పరిపాలనలో పాల్గొనడంలో ఆ శాఖ అత్యధిక భారాన్ని వహిస్తున్నది. రెవిన్యూ సిబ్బంది ఉన్నచోట లెక్కలు సరిగా ఉన్నాయన్నది తమ అనుభవంగా ఆయన పేర్కొన్నారు.

ఆదివాసీ ప్రాంతాల సమాయ కార్యక్రమాలు, గ్రామీణ కూలీలకు గృహనిర్మాణం వ్యయం, రక్షిత మంచినీటి పథకాలు, రోడ్ల నిర్వహణ, రాష్ట్ర పంచాయితీ రాజ్యమండలిని పటిష్టంగా పని చేయించడానికి చర్యలు నిన్న చర్చకు వచ్చాయి.

నిన్న శుక్రవారం జరిగిన ఆరు సర్కార్ జిల్లాల అధ్యక్షుల సమావేశానికి పంచాయితీరాజ్యశాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు. గుంటూరు, శ్రీకాకుళం జిల్లా పరిషత్ అధ్యక్షులు సమావేశానికి హాజరు కాలేదు.

జిల్లా పరిషత్‌లు రద్దు కాబోతున్నాయన్న దానిపై శ్రీ అల్లూరి బాపిరాజు(పశ్చిమగోదావరి) శ్రీ పి. కోటేశ్వరరావు(కృష్ణా) శ్రీ పాగి గీతారామరాజు (విశాఖపట్నం), శ్రీ సత్యనారాయణ రావు (తూర్పు గోదావరి) అధ్యక్షులు ప్రసంగించారు. పని చేయడంలో ప్రభుత్వపరంగా అనేక ఆటంకాలు ఉంటున్నా జిల్లాపరిషత్‌లు చెప్పుకో తగిన సేవ చేశాయని పరిషత్ అధ్యక్షులు తమ ప్రసంగంలో పేర్కొన్నారు. పంచాయితీ రాజ్య కార్యదర్శి కమిషనర్, జిల్లా కలెక్టర్ల నుండి తమ ఆదరోధాలు ఎదురవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఇంజనీరింగ్ శాఖ నుండి లోక్లు భవనాలు, పబ్లిక్‌వర్క్సు వారినుండి తలవాప్పి ఎదురవుతున్నదన్నారు. ఇంతకంటే సమర్థవంతమైన పరిపాలనా యంత్రాంగాన్ని రూపొందిస్తే, జిల్లా పరిషత్‌లు రద్దు చేస్తే తమకు ఏమీ అభ్యంతరం లేదని నలుగురు పరిషత్ అధ్యక్షులు పేర్కొన్నారు.

తన వైఫల్యాలను పంచాయితీరాజ్యంపై ప్రభుత్వం రుద్దరాదని, ప్రభుత్వం నుండి సహకారం లభించడం లేదని శ్రీ పి. కోటేశ్వరరావు పేర్కొన్నారు. హరిజనులకు తది తరులకునప్పటికీగా ఋణాలు యిస్తున్నారని శ్రీ ఆల్లూరి బాపిరాజు అన్నారు.

జిల్లా పరిషత్‌లను రద్దు చేయాలని తలపని తలంపుగా ప్రభుత్వం ఎందుకు అనుకున్నదో ఆశ్చర్యకరంగా ఉన్నదని శ్రీ సత్యనారాయణరావు అన్నారు. పంచాయితీ రాజ్యాన్ని సంస్కరించాలన్న ప్రభుత్వం ఉత్సాహం వెనుక ఏదో కొంత రాజకీయం ఉందన్నారు.

జిల్లా పరిషత్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు జరిపే విధానానికి రాజాగిరి సీతారామరాజు హర్షం వ్యక్తపరచారు. వెంగళరావు సంఘం సిఫారసులను ఎందుకు అమలు పరచలేదన్నారు. ప్రజలకు సంతృప్తిని కలుగజేసే విధంగా పరిషత్‌లు పని చేశాయన్నారు.

పంచాయితీ రాజ్ సిబ్బంది రాష్ట్ర మహాసభ వాయిదా

బందరు, మే 4: ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్య మినిస్ట్రీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సర్వసభ్య మహాసభలు, రాష్ట్ర సమావేశం, విజయనాథలో ఈ నెల 6, 7 తేదీలలో జరగవలసినది అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు అధ్యక్షుడు శ్రీ కె. వెంకటరత్నం నేడొక ప్రకటన చేశారు. 7 వ తేదీన మంత్రివర్గ సమావేశం వున్నందున మంత్రులు అందుబాటు ప్రకారం ఈ సభకు హాజరు కాలేమని తో ఆలా సభను వాయిదా వేయవలసి వచ్చినట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. భవిష్యత్కార్యక్రమం త్వరలో ప్రతినిధులకు తెలియజేయగలమన్నారు.

—:o:—

మంత్రి శ్రీ ఎల్. ఎస్. మిశ్రా

న్యూఢిల్లీ, మే 4: విదేశీ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ ఎల్. ఎస్. మిశ్రా నేటి ఉదయం ఇక్కడనుంచి మాస్కో వెళ్ళారు. ఆయన రష్యాలో మూడు రోజులు పర్యటిస్తారు.

విజయవాడలో చిత్రాలు

శ్రీనివాసమహల్—గుడిగంటలు, సరస్వతి—మా మంచి అక్కయ్య, రాజకుమారి—నైతు కుటుంబం, మారుతి—తిరుపతి—కన్యాకుమారి యాత్ర, శేషమహల్—అమర్‌ప్రేమ్, రూర కళామందిరం—మాస్కాంటికోడలు, అలంకార్—సిపాయి చిన్నయ్య, రామాటాకీసు—సామరి పాత్ర, ఉర్వశి—చరాలకి, మేనక—మాయూరి మొగాళ్లు, ఈశ్వర్—ఆలిబాబా 40 దొంగలు విజయటాకీసు—పాండవ వనవాసం, చినోదా—సంపూర్ణ రామాయణం, లక్ష్మీ—అంతా మన మంచికే, అప్సరా—వంశోద్ధారకుడు, పైలాండ్ శ్రీ కన్యకా పరమేశ్వరి కళ, నవరంగ్—దోరపా లీలామహల్—కలక్టర్ జానకి

జంటనగరాల్లో చిత్రాలు

దీపక్, సాగర్, చిత్రాణి : మా పూరి మొనగాళ్ళు, సుదర్శన్, సెలెక్ట్, రాజేశ్వర్—కలెక్టరు జానకి, వెంకటేశ్, పారిజాత—సంపూర్ణ రామాయణం, జగంత్, అలంకార్—అంతా మన మంచికే, శాంతి, అంజలి—వంశోద్ధారకుడు, రీగల్, జగత్—నైతు కుటుంబం, సంగం—మలబీట్లు, జాతాజీ చిత్రమందిర్—మా ఇంటికోడలు, అత, స్కైలైన్, ఆశా, ప్రజా—జరూరత్, నవరంగ్, కృష్ణ, మనోహర్—ఆమభస్, అశోక్, శ్యామ్, సుధ సంగీత : ఆదరాన్, దిల్వాడ్, సీనర్వా—గంగా తేరా పానీ అమృత్, పాలస్ : దోరహా, ప్రభాత్—దోరస్తీ, లిబర్టీ—బంగ్లాదేశ్‌కి కసాటి, చిత్రాంతి : దుష్ట క్లబ్, కల్పన—కల్‌ఆజ అవ్‌రీ కల్, జమరుడ్—ఉపహార్, రమాత్ మహల్ — పాలేరాము పాలేరమ్మ, రామకృష్ణ 70 ఎం. ఎ

గంటల పంచాంగం

శ్రీప్రభవి సం. ఆ. వైశాఖ బ. షష్ఠి
1972వ సం. మే 5 శుక్రవారం
శుక్ర: బ. షష్ఠి: 24.00, ఉత్తరాషాఢ: సా. 6.38, వర్జ్యం: రా. 10.45 మొదలు 12.24 వరకు.

1972వ సం. మే 6 శనివారం
శని: బ. సప్తమి: ఉ. 6.02, అష్టమి: తె. 5.40, శ్రవణం: సా. 7.18, వర్జ్యం: రా. 11.17 మొదలు 12.53 వరకు.

ఆంధ్రపత్రిక

ఒప్పలేయని యొవరించిన
నృపవర యత్రియము తన మనంబునకగు దా
పరులకు నది సేయుటనికి
పరాయణుడు పరమ ధర్మపథుడు కెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావి సం. అధిక వైశాఖ బ. షష్ఠి
శుక్రవారం

మంచినీటి సౌకర్యం: మూడు నాలుగేళ్లు

—:o:—

రాష్ట్రంలో అన్ని గ్రామాలకు మూడు నాలుగు సంవత్సరాలలో మంచినీటి సౌకర్యాలు కల్పిస్తామని పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీరు శ్రీ టి. ఎన్. స్వామి ఇటీవల హైదరాబాదులో వెల్లడి చేశారు. ఈ సందర్భంలో ఆయన కొన్ని అంకెలను ఉదహరించారు. రాష్ట్రంలో 27,685 గ్రామాలు, 26,460 శివార్లు ఉన్నాయని, వానిలో జరిగిన పదేళ్లలోను 38 వేల గ్రామాలకు, శివార్లకు మంచి నీటి సౌకర్యాలు కల్పించబడినాయని ఇంకా 16 వేల గ్రామాలకు, శివార్లకు మంచినీటి సౌకర్యం కల్పించవలసి ఉన్నదని ఆయన చెప్పారు. పంచాయతీరాజ్య మంత్రి శ్రీ హయగ్రీవాచారి మాట్లాడుతూ, జీవిత బీమా సంస్థ సహకారంతో ఈ సంవత్సరం 10 కోట్ల రూపాయల ఖర్చుతో 9 వందల రక్షిత పథకాలు చేపట్టబడనున్నట్లు గుంటూరు జిల్లాలో ఒక చోట అన్నాడుతూ వివరించారు. పూర్వం పంచాయతీ రాజ్య శాఖా మాత్యులుగా ఉన్నవారు గూడా ఈ రకమైన నీటి పథకాలు, జీవితబీమా సహకారం గురించి మాట్లాడుతూనే వచ్చారు. అయినా రాష్ట్రంలో ఏ సంవత్సరానికా సంవత్సరం మంచినీటి ఎద్దడి ప్రణాళిక పద్ధతి అభివృద్ధికన్నా ఎక్కువవేగంతో రాష్ట్రం అంతకూ ప్రాకిపోతున్నది. పూర్వం రాష్ట్రంలో వర్షాభావం వరిపాటి అయిపోయిన ప్రాంతాలలో మాత్రమే వేసవిలో నీటి ఎద్దడి సంభవిస్తే ఈ సంవత్సరం కృష్ణా, గోదావరీయోర్మధ్య దేశంలో గూడా సంభవించింది. ఒక తెలంగాణా విషయం చెప్పనే అక్కరలేదు. పరిస్థితి ఇట్లా ఉండగా ఈ మంచినీటి సౌకర్యపు ఆలోచనలలో పట్టణాలు, పల్లెలు పద్ధతి వచ్చినట్లు కన్పిస్తున్నది. ఇక్కడ ప్రాధాన్యతల నిర్ణయంలో పద్ధతి ఏర్పడుకున్నట్లు కన్పించదు. ఇట్లా మంచినీటి సౌకర్యపు కల్పన వ్యవహారం అదో రకమైన అవ్యవస్థగా రూపొందుతూ ఏదోమిటో అర్థం కాని స్థితి ఒకటి ఏర్పడుతున్నది.

ఈ మంచినీటి సమస్యలలో కొన్ని విచిత్రమైన పరిస్థితులు ఉన్నాయి. వాని లక్షణం ఎట్లా ఉంటుంది అంటే, వర్షాలు పడగానే చెరువులు, బావులు నిండి నీటి ఎద్దడి తగ్గుతుంది. అప్పటితో ఆ విషయాన్ని గురించి అంతా మరచిపోతూ ఉంటారు. తిరిగి వేసవి కాలం వస్తేనేగాని ఆ సమస్య ఎదురుకాదు. అప్పుడు రిగ్గులు రిగ్గులు అంటూ బయలుదేరడం జరుగుతుంది. ఇది ఇట్లా కనీసం పది సంవత్సరాల నుంచి అనునా జరుగుతోంది. అంతకు ముందు పరిస్థితి ఇంతకన్నా క్షీణంగా ఉండి వుంటుంది. వచ్చినవేవి అనావృష్టిగా మారింది అంటే, అది మారాక పంటలో కొనసాగింగి అంటే అన్నము ప్రజలు పడే బాధ పెరుగుతున్నదే మాత్రమే తెలుస్తుంది—అన్న సామెతకు అనుగుణంగా పరిణమిస్తుంది.

ఈ రకమైన బాధను వరసగా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటూనే వస్తున్నది. ఇందుకు కారణం—దక్షిణ దేశంలో ఉన్న అనావృష్టి ప్రాంతంలో అధిక భాగం ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. అనావృష్టి ప్రాంతం అంటే వర్షం తక్కువగా పడే ప్రాంతం అని అర్థం. రానురాను ఆ అనావృష్టి రాష్ట్రం అంతకు విస్తరిస్తూ వస్తున్నది. ఇటీవల ఈ అనావృష్టి విషయాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివరాలనుబట్టి రాష్ట్రంలో అన్ని జిల్లాలలోను అనావృష్టి తన చిద్విలాసాన్ని చూపించింది. దీనితో రాష్ట్రంలో అనేక రకాలైన కష్టాలు సంప్రాప్తం అవుతున్నాయి. అట్టి వానిలో ఈ మంచినీటి సమస్య ఒకటి.

బావులను లోతు చేస్తేనూ, కొత్త బావులు త్రవ్వితేనూ ఈ మంచినీటి ఎద్దడి తీరిపోతుందన్న భావం ఆర్జవమై కన్పించదు. ఎందుచేత నంటే భూగర్భ జలం అధికంగా ఉన్నచోట్ల ఈ పద్ధతి ఉపయోగపడుతుంది. అనుభవాన్ని బట్టి, శాస్త్రాన్నిబట్టి భూగర్భ జలం అన్నది నదులు ప్రవహించే ప్రాంతాలలో అధికంగా ఉంటుంది. ఆ నదులు లేని చోట్ల కదాచిత్‌గా తప్ప, ఎంతలోతు త్రవ్వినా నీళ్లు పడక పోవచ్చు. మరి నదులకు దూరంగా ఉన్న ప్రాంతాలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. అటువంటి ప్రదేశాలలో మంచినీటి వనరులు కల్పించాలంటే ఏమి చేయాలి? ప్రభుత్వం ఇప్పుడు ముఖ్యంగా ఆలోచించవలసిన విషయం ఇది. ఈ సమస్యను రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో ఒక విధంగా పరిష్కారం చేయవచ్చు. పూర్వపు పంటచెరువులు లేక భగీరథ్‌తటాకాలను బాగుచేసి, వాటికి పూర్వం ఉన్న నీటివనరులను పదిలం చేయడం ఒకటి, ఇంకొకటి ఆ పూర్వులు ఆ ప్రాంతంలో అనుసరించిన ఇంజనీరింగు పద్ధతులను పరిశీలించి, ఇప్పటి విజ్ఞానాన్ని దానితో మిళితం చేసి కొత్త తటాకాలను నిర్మాణం చేయడం. ఈ పనులవల్ల పుణ్యము పురుషార్థము కలిసివచ్చినట్లు, కొత్త నీలలను సాగులోనికి తీసుకురావడానికి ఆస్కారం ఏర్పడుతుంది; మంచినీటి కొరత చాలావరకు తీరుతుంది. అంతేగాక ఇప్పుడు వర్షాకాలం రాగానే వరదలు పెరిగి, నానా భీభత్సము చేస్తూ వస్తున్న అనేక కొండ వాగులు, వాగులు ప్రవహించే నీరు ప్రయోజనకరంగా వినియోగంలోనికి తీసుకురాబడినట్లు అవుతుంది.

ఇటువంటి విషయాలు ఎట్లా ఉన్నా ఈ మంచినీటి సౌకర్య కల్పన కార్యక్రమం— అవసర నైవేద్యం పద్ధతిలో గాక, శాశ్వత స్థాయిలో కొనసాగవలసిన అవసరం ఉంది. ఈ కార్యక్రమం— భూమి సంస్కరణ కన్నా కూడా ముఖ్యమైంది. ప్రజల బ్రతుకుకు ముఖ్యమైన ఆధారం జీవనమే గదా!

స్వర్గీయ జాకీర్‌హుస్సేన్ సేవ

ఢిల్లీ వర్ధంతి సభలో ప్రముఖుల శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, మే 4: భారతరాష్ట్రపతి స్వర్గీయ జాకీర్‌హుసేన్ వర్ధంతి విన్న ఇక్కడ జరిగింది.

జాకీర్‌హుస్సేన్ స్మారకచిహ్నం వద్ద ఖురాన్ పటనం జరిగింది.

ఉదయంచాలామందిజనంజమియామిలియా విశ్వవిద్యాలయానికి వెళ్లి, ఆస్మారక చిహ్నం పై పుష్పగుచ్ఛాలు ఉంచారు. సాయంత్రం బహిరంగసభ జరిగింది. పలువురు వక్తలు స్వర్గీయ జాకీర్‌హుసేన్‌కు శ్రద్ధాంజలి సమర్పించారు.

భూమి అన్యాక్రాంతం నిషేధం ఆర్డినెన్సు రాజ్యాంగ విరుద్ధం

హైకోర్టు న్యాయవాది కోటేశ్వరరావు విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 4: వ్యవసాయం భూముల బదిలాయింపు నిషేధించే 1972 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూముల (అన్యాక్రాంతం నిషేధం) ఆర్డినెన్సు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను అతిక్రమించటమే గాక రాజ్యాంగంలోని 39 ఆర్టికలంలో గల బి. సి. సూత్రాలలో పేర్కొనబడిన ఆదేశిక సూత్రాలను కూడా అధిగమిస్తున్నారుని రాష్ట్ర హైకోర్టు న్యాయవాది శ్రీ వి. ఎ. కోటేశ్వరరావు పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని 39 వ అధికరణలోని బి. సి. సూత్రాల ప్రకారం ఒక వ్యక్తి ఆస్తి సంపాదించటాన్ని నిషేధిస్తూ చట్టం చేయటానికీ, దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తస్వామ్యం అణచివేయటానికీ, వస్తువుల మధ్య తేడా తగ్గించి వేయటానికి చట్టాలుచేసే అధికారం ప్రభుత్వానికి వున్నది. అయితే ఆస్తిని తగ్గించుకొనటానికి ఆస్తిని ఇతరులకు బదలాయించడాన్ని 39 వ అధికరణం నిషేధించటంలేదు.

త్వరలో చేయబోతున్నట్టు చెప్పబడుతున్న చట్టం ఒక తిరోగామి చర్య. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా వున్న వ్యవసాయదారుల వర్గాన్ని దెబ్బకొట్టటానికి, రాజకీయదృష్టితో ఈ చట్టం చేయనున్నట్లు ఆయన విమర్శించారు.

భారత రాజ్యాంగంలోని వివిధ అధికరణలు దృష్ట్యా, ఈ ఆర్డినెన్సులోని అంశాలను విమర్శనాత్మకంగా పరిశీలిస్తూ శ్రీ కోటేశ్వరరావు ఇలా అన్నారు.

వ్యవసాయ భూముల పరిమితిని తగ్గిస్తూ 1961 వ్యవసాయ కమతాల చట్టాన్ని సవరించటానికి చర్యలు తీసుకునేలోగా, రాజ్యాంగంలోని 39 వ అధికరణలోని బి. సి. సూత్రాలలోగల ఆదేశసూత్రాలఅమలుకుపిలుగా ఈ ఆర్డినెన్సు జారీ చేసినట్లు ఆర్డినెన్సులోని ఉపోద్ఘాతంలో పేర్కొన్నారు. పేర్కొనబడిన గరిష్ట పరిమితికి మించి భూమిగల వ్యక్తి తన భూమిని అమ్మకం, బహుమానం, బదలాయింపు, తాకట్టు పెట్టటం చెల్లదని ఆర్డినెన్సులోని 5 వ అధికరణ పేర్కొంటున్నది.

ఆర్డినెన్సులోని వాలుగవ అధికరణలో నిర్ణీత పరిమితి ఈ విధంగా పేర్కొనబడింది: (ఎ) మాగాణి భూములైతే నాలుగున్నర హెక్టారులు. (బి) మెట్టభూమి అయితే 10 హెక్టారులు.

ఇంకో విధంగా చెప్పాలంటే నిర్ణీత పరిమితిలో భూమిగల వ్యక్తి తన భూమిని అన్యాక్రాంతం చేయటానికి వ్రాసిన ఆర్డినెన్సులోని నిబంధనలను విమర్శనాత్మకంగా పరిశీలిస్తే, ఇది ప్రాథమిక హక్కులను భంగకరమనీ, రాజ్యాంగంలోని 39 వ అధికరణలోగల ఆదేశిక సూత్రాలను అతిక్రమిస్తున్నదనీ ఎవరికైనా తెలిసిపోతుంది.

రాజ్యాంగంలోని 37 వ అధికరణ ప్రకారం ప్రభుత్వ విధాన ఆదేశిక సూత్రాలను చట్ట రీత్యా అమలు జరిపి తీరాలన్న నిబంధన లేదు. కాని ఈ సూత్రాలు ప్రభుత్వ యంత్రాంగానికి ప్రాథమిక సూత్రాలుగా వుంటున్నాయి. చట్టాలు చేసేటప్పుడు వీటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, అనుసరించవలసిన బాధ్యత ప్రభుత్వానికి గలదు.

రాజ్యాంగంలోని 39 అధికరణ ప్రకారం (ఎ) జీవించటానికి అవసరమైన మార్గాలు అవలంబించటానికి ప్రజలందరికీ సమాన హక్కులను వున్నాయి. (బి) సమాజ నిధులను, వనరులను ప్రజలందరి శ్రేయస్సు కాపాడటానికి వీలైనంతగా పంపిణీ చేయటం, (సి) సామాన్య మానవుని శ్రేయస్సుకు భంగం కలుగకుండా, సంపద కేంద్రీకృతం కాకుండా ఆర్థిక వ్యవస్థ పని చేసేటట్టు చూడటానికి ప్రభుత్వం తన విధానాలను ముఖ్యంగా కేంద్రీకరించాలి.

రాజ్యాంగంలోని 39 వ అధికరణ ప్రకారం పొరుగుపట్ల ప్రభుత్వానికి ఈ కింది బాధ్యతలు గలవు:

(ఎ) జీవితావసరాలను సమకూర్చటానికి మార్గాలను సమకూర్చటం (బి) (సి) ఉత్పత్తి పెరిగేటట్లుగాను, సంపద ఉత్పత్తి మార్గాలు కేంద్రీకృతం కాకుండా చేయటానికీ, ఆర్థిక పద్ధతిని, నిధులయాజమాన్యాన్నిమార్చుచేయాలి

మరొక మాటలో చెప్పాలంటే (బి) (సి) సూత్రాల ప్రకారం చేయబడిన చట్టాలు 39 వ అధికరణంలోని (ఎ) సూత్రం సాధించటానికే ఉద్దేశించబడాలి. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనట్లు చెప్పక తప్పదు.

రాజ్యాంగంలోని 39వ అధికరణలోని (బి) (సి) సూత్రాల ప్రకారంగల ఆదేశిక సూత్రాలను అమలు చేయటానికి ప్రభుత్వం చేసే చట్టం పరిమితిని మించి సంపద సేకరించటాన్ని నిషేధించటానికీ, సంపదకేంద్రీకరణను విరోధించటానికీ పొరుగు ఆదాయాల మధ్య వ్యత్యాసాలను తగ్గించటానికి వీలుగా వుండాలి. అందుచేత వ్యక్తుల వద్దగల భూమిని తగ్గించటానికై భూమి నిన్ అన్యాక్రాంతం చేయరాదంటూ జారీ అయి ఆర్డినెన్స్ రాజ్యాంగంలోని 39 వ అధికరణ ప్రకారం శూన్యమని కోటేశ్వరరావు వివరించారు.

1961 వ్యవసాయ కమతాల చట్టానికి తలపెట్టిన సవరణ వ్యవసాయ భూముల పరిమితిని తగ్గించటానికి ఉద్దేశించబడింది. ఈ సవరణకు అనుగుణంగానే రైతులు స్వచ్ఛందంగా తమ భూములను తగ్గించటానికి విక్రయించటమో యివ్వటమో రకంగానో చర్యలు తీసుకొంటున్నారు. దీని వలన వ్యవసాయదారుల వర్గంవారు కొత్త పద్ధతులకు అనుగుణంగా సర్దుకోవటానికీ, వ్యవసాయ సంస్కరణల అమలులో ప్రభుత్వానికి సహకరించటానికి సిద్ధపడ్డట్టు విదిత మవుతోంది. అటువంటప్పుడు వ్యవసాయదారులు తమ భూములను త్యజించుకోకుండా ప్రభుత్వం ఎందుకు ఆడు పడుతుందో తెలియటంలేదు. బహుశా వ్యవసాయ సంస్కరణలు చేస్తున్న ఘనత తనకు దక్కించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నట్టు కనబడుతున్నది.

రాష్ట్ర గవర్నర్ జారీచేసిన ఆర్డినెన్స్ రాజ్యాంగంలోని 19 (ఎస్) ను అతిక్రమిస్తున్నది. ఈ అధికరణ ప్రకారం పొరుగుకు ఆస్తి సంపాదించుకోవటానికి అమ్ముకోవటానికి హక్కుగలదు. రాజ్యాంగంలోని 14 అధికరణప్రకారం పొరుగుందరికీ సమానమైన హామీలుగలవు. దానివిగూడా ఈ ఆర్డినెన్సు అతిక్రమిస్తున్నది.

ఆర్థికకక్షుష్ట్యమూస్తే వ్యవసాయభూముల ధరలు హఠాత్తుగా తగ్గిపోతాయి.

వ్యవసాయ రంగంలో ఆర్థిక మాంద్యం ఏర్పడి ఉత్పత్తి తగ్గిపోతుంది. ఏ విధంగా చూసినా ఈ ఆర్డినెన్సు తిరోగామి చర్యే అవుతుంది. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలకు వ్యతిరేకం. ఈ ఆర్డినెన్సును ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఉపసంహరించుకోవటం మంచిది.

నూలు ధరల తగ్గింపుకై ప్రభుత్వం చర్యలు

అఖిల భారత చేనేత మహాసభలో కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎ. సి. జార్జి హామీ

న్యూఢిల్లీ, మే 4: నూలు ధరల విషయంలో స్వయంగా క్రమశిక్షణను పాటించవలసిందని నూలు మిల్లులను కోరుతున్నామనీ, ఈ సందర్భంలో ప్రభుత్వం జోక్యం చేసుకొనవలసిన అవసరం ఉండదని భావిస్తున్నామనీ కేంద్ర ఉప మంత్రి శ్రీ ఎ. సి. జార్జి నిన్న ఇక్కడ అఖిలభారత చేనేత మహాసభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు.

మహాసభకు హాజరైన ప్రతినిధులు నూలు ధరలు విపరీతంగా పెరిగినందుకు ఆందోళన వ్యక్తంచేస్తూ, దీనిమూలంగా 50 శాతం చేనేత కార్మికులకు పనులు లేకుండా పోయాయని ప్రభుత్వానికి తెల్పారు.

శ్రీ జార్జి తమ ప్రసంగం కొనసాగిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల మూలంగా రానున్న కొన్ని మాసాలలో నూలు ధరలు మామూలు స్థాయికి రాగలవని హామీ ఇచ్చారు.

వస్త్ర దిగుమతులను వీలైనంత తక్కువ స్థాయికి తగ్గించడం జరుగుతుందనీ, మూలనిధి పథకాన్ని ప్రస్తుత పరిస్థితులలో కొనసాగించవలసిన అవసరం లేదనీ కూడా ఆయన అన్నారు.

ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిధుల కేటాయింపు విషయంలో చేనేత పరిశ్రమకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని హామీ ఇస్తూ, ఈ పురాతనమైన వృత్తిలోనివారు సగౌరవంగా బ్రతుక గలిగేందుకు అవసరమైన చర్యలన్నీ ప్రభుత్వం తీసుకొనగలదని తెల్పారు.

ప్రణాళిక సంఘం ఈ పరిశ్రమ కోరికలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన చర్య తీసుకొనేట్లు తాము చూడగలమని కూడా ఆయన చెప్పారు.

ఈ పరిశ్రమకు కేటాయించబడిన నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు ఇతరత్రా మళ్లిస్తున్నవని వచ్చిన ఫిర్యాదులను ప్రస్తావించి, కేంద్రం ఈ సమస్య పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వాలకు నచ్చచెప్పగలదనీ, అవసరమైతే బలవంతం చేస్తుందనీ తెల్పారు.

అఖిలభారత చేనేత వస్త్రాల మార్కెటింగ్ సహకార సంఘం తరఫున ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎం. సోమప్ప, కెండుకోట్ల జనం ఆధారపడి ఉన్న చేనేత పరిశ్రమ సమస్యలను వివరిస్తూ, భారీ సంఖ్యాకులైన చేనేత పని వారిని వారి కర్మకు వదిలివేస్తే గరీబీ హటావ్ నినాదానికి అర్థం ఉండదన్నారు.

రంగు చీరెల ఉత్పత్తిని కేవలం చేయగ్గలిగే ప్రత్యేకిస్తూ జారీ చేయబడిన ఉత్తర్వులను ఖచ్చితంగా అమలు జరపాలని కోరుతూ, ఈ విధానానికి వ్యతిరేకంగా లాబీయింగ్ ఉద్యమం జరుగుతున్నదనీ, కుట్టీర పరిశ్రమగ్గాల యజమానుల తరఫున జరుగుతున్న ఈ ఉద్యమంలో చినామీగా రాజకీయవాదులు, శాసన సభ్యులు కూడా చేరారనీ ఆయన అన్నారు.

అఖిలభారత చేనేత బోర్డువారు ఖాదీ కమీషన్ మాదిరిగా చట్టబద్ధమైన సంస్థగా మార్చాలని సూచిస్తూ, 1966లోనే రాష్ట్రపతి పార్లమెంటు ఉభయ సభల సమిష్టి సమావేశంలో ఈ ప్రతిపాదన చేశారని శ్రీ సోమప్ప చెప్పారు.

—:o:—

దోర్నాల వద్ద టూరిస్ట్ బస్ ప్రమాదం

నల్గొండ దుర్మరణం

కర్నూలు, మే 4: నిజామాబాద్ జిల్లా నుంచి శ్రీశైలం వచ్చిన ఒక యాత్రికుల బస్సు దోర్నాల వెడుతూండగా యంత్ర సంబంధమైన లోపం ఏర్పడి ఒక రాయికి ఢీకొన్నది. ఇద్దరు పురుషులు, ఒక స్త్రీ, ఒక శిశువు అక్కడికక్కడే మరణించారు. మిగిలిన ప్రయాణికులకు స్వల్పంగా గాయాలు తగిలాయి. వారికి దోర్నాల ఆసుపత్రిలో చికిత్స చేశారు.

రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధికై సంఘటిత కృషి

విజయవాడలో నేడు జరుగనున్న మహాసభ లక్ష్యం: ఆహ్వాన సంఘాధ్యక్షుని వివరణ

విజయవాడ, మే 4: ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన కులాలవారికి తరగతులవారికి వేర్వేరు సంఘాలైతే వున్నాయి. గాని వీటి మధ్య ఒక సమన్వయం కుదిర్చే ఏర్పాటు జరుగలేదు. వీటి నన్నింటిని ఒక కోవకు తెచ్చి సంఘటితంచేసి, రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన అనేక పథకాలను సక్రమంగా అమలు చేయించుకునేటందుకు సంఘటిత కృషి జరగాలన్న ధ్యేయంతో విజయవాడలో రేపటినుంచి రెండు రోజులపాటు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల మహాసభలు ఏర్పాటైనాయి. ఈ మహాసభలకు 2 వేలకు పైగా ప్రతినిధులు హాజరు కాగలరనుకుంటున్నారు" అని ఆహ్వాన సంఘం అధ్యక్షులు సిటీ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చదలవాడ వేంకటరావు నే డిక్కడ పత్రికా ప్రతినిధులకు వివరించారు.

రాష్ట్రంలో గల 92 వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కూడా ప్రభుత్వం అభివృద్ధి పథకాలను సంకల్పించక పోలేదు. జి. ఒ. లు కూడా జారీ అయినాయి కాని వీటి అమలులో జాప్యం, లోపాలు వుంటూ వస్తూ వున్నాయి. 'సిరిజనులు' అనగా ఉన్నవారే తిరిగి ఈ రజక, యాదవ, శాలివాహన, నాయీ బ్రాహ్మణాది కులములవారి కొరకై వచ్చిన పథకాలను తమ స్వార్థానికై వినియోగించుకుంటున్నారు. ఇట్టి లోపాలు లేకుండా తమ కోరికలను ప్రభుత్వంతో సానుకూల్యంగా పరిష్కరింపకొనే నిమిత్తం ఈ వెనుకబడిన కులాల తరగతులవారంతా ఒక ఫెడరేషన్‌గా రూపొందే ప్రయత్నమే ఈ మహాసభలు.

రేపు మధ్యాహ్నం 3 గంటలకు విషయ నిర్ణయ మహాసభలు జరుగుతాయి. 6 వ తేదీ ఉదయంనుంచి విజయవాడలో బందరు రోడ్డు ప్రక్కనగల మ్యునిసిపల్ స్టేడియంలో ప్రతినిధుల సభలు జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన వర్గాలకు బలహీన వర్గాలకు పట్టుదలతో ఎంతో మేలు చేయ సంకల్పించి వారి పరిపూర్ణ విశ్వాసాన్ని చూరగొన్న ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ సభలను 6 వ తేదీ ఉదయం ప్రారంభోత్సవం చేస్తారు. అదే సాయంకాలం ముఖ్యమంత్రికి స్థానిక గాంధీజీ మ్యునిసిపల్ హైస్కూలు ఆవరణలో సన్మానం కూడా చేయాలని నిర్ణయించుకున్నాము" అని శ్రీ వేంకట్రావు చెప్పారు. శాలివాహన కులాలవారు కుండలు చేసుకునేందుకు అవసరమైన మట్టి కొన్ని ప్రాంతాలో మాత్రం లభ్యమవుతుంది. దీనికై ప్రభుత్వం జి. ఒ. వచ్చినా అమలులో మాత్రం పై కులంవారికి మేలు [illegible] ఉన్నారు. [illegible] యాదవ

జులై నుంచి ఆగ్నేయ ఆసియా మార్కెట్‌లో ఎఫ్. సి. ఐ. ప్రవేశం

అధ్యక్షుడు సర్దార్ ఇక్బాల్‌సింగ్ ప్రకటన

బెంగుళూరు, మే 4: భారత ఆహార సంస్థ వచ్చే జులై మాసం నుంచి ఆగ్నేయ ఆసియా రాజ్యాల మార్కెట్‌లకు పెద్ద ఎత్తున ఎగుమతులు ప్రారంభింప గలదని ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఇక్బాల్‌సింగ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఇక్కడ భారత ఆహార సంస్థ అమ్మకాల కేంద్రం ప్రారంభోత్సవానికి ఆయన అధ్యక్షత వహించారు. మన దేశం ఆహార ధాన్యాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించడమే కాక, ఈ నెలాఖరు లోగా బంగ్లాదేశ్‌కు సుమారు 7.5 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పంపడానికి అంగీకరించిందనీ, ఇందులో లక్షటన్నుల బియ్యంకూడా ఉన్నదనీ శ్రీ సింగ్ తెల్పారు.

ధరలను నిలకడగా ఉంచేందుకు భారత ఆహారసంస్థ ప్రత్యేకమంగా దేశవ్యాప్తంగా 30 అమ్మకం కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిశ్చయించుకున్నదనీ, బొంబాయి, మద్రాసు, బరోడాలలో ఇదివరకే ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయనీ, ఇక్కడ ఏర్పాటు అవుతున్నదని నాలుగవదనీ శ్రీ సింగ్ చెప్పారు. ఇంతకుముందు ఏర్పాటు చేసిన మూడు కేంద్రాలు గత రెండుమాసాలలో 1.75 లక్షల టన్నులబియ్యాధాన్యాలు విక్రయించాయన్నారు. సుమారు 26 కేంద్రాలు రెండు మాసాలలో ఏర్పడగలవన్నారు.

ఈ సంవత్సరాంతంలోగా ఆహార సంస్థ దేశంలో 301 అమ్మకం కేంద్రాలు నెలకొల్పుతుందని ఆయన చెప్పారు.

గత సంవత్సరం ఆహార సంస్థవద్ద 70 లక్షల టన్నుల ఆహారధాన్యాలు నిల్వ ఉన్నవనీ, ఈ ఏడాది కొత్త పంటనుంచి సుమారు 65 లక్షల టన్నుల ధాన్యం సేకరించవచ్చునని భావిస్తున్నామన్నారు.

పరిశ్రమల మంత్రి శ్రీ ఆలగం వెంగళరావు, విజయవాడ నటరాజ హోటలులో జరిగిన పారిశ్రామికుల సభలో ఉపన్యసించినప్పుడు తీసిన ఈ ఫొటోలో వేదికపైన వున్నవారు ఎడమ నుండి కుడికి— శ్రీ బి. [illegible] రెడ్డి (డి. ఆర్. ఒ.) శ్రీ బి. ఎస్. అప్పారావు (ఎ. పి. ఎస్. ఐ. ఎ. అధ్యక్షులు) శ్రీ లూథర్ (పరిశ్రమల డైరెక్టర్) శ్రీ రాజు ([illegible] పరిశ్రమల జాయింట్ డైరెక్టరు.)

దినఫలం

మీనం

మూతన వ్యవహారాలకు: మే 5 శుక్రవారం—మంచిది. 6 శనివారం—ఉదయం గం. 6.2 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది.

(ప్రయాణాలకు: మే 5 శుక్రవారం—తిథి మంచిది. సాయంత్రం గం. 6.38 వరకు నక్షత్రం సామాన్యం (ఆనందయోగం మంచిది) తరువాత మంచిది. (దూర్ముయోగం మంచిది కాదు.) 6 శనివారం—ఉదయం గం 6.2 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది. (సాయంత్రం గం 7.18 వరకు స్థిరయోగం సామాన్యం. తరువాత వర్జమాన యోగం మంచిది.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును, గమనించవలెను.)

జన్మదినఫలం: మే 5 — ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సులువుగా నెరవేరతాయి. కాని కొంతమంది మిత్రుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. మీకు ముమ్మందు ఉపయోగించగల వ్యక్తులను కల్పుకొంటారు. ప్రయాణాల్లో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబవ్యవహారాలు బాగుంటాయి. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

5-5-72 శుక్రవారం

శక సం. 1894 వైశాఖమాసం 15

మేషం

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృషభం

ఈ దినం మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. కృత్తిక నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మిథునం

అన్ని వ్యవహారాల్లోను వ్యతిరేక పరిస్థితి ఏర్పడుతుంది. సామరస్యంతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ఆర్ద్రా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆశ్లేషనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

సింహం

రావలసిన డబ్బు సమయానికి అందక పోవడం వలన ఇబ్బంది కలుగుతుంది. దైవ కార్యాలు నెరవేరతాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. మఘానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య

వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు. మిత్రుల సహాయం లభించగలదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఉత్తరా నక్షత్ర జాతకులకు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. బంధు మిత్రులను కల్పుకొంటారు. స్వాతీనక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సంతోషకరమైన వార్తలు వింటారు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

ఎలియట్ — కన్యాకుమారి యాత్రలో ఒక దృశ్యం.

★ విడుదలైన చిత్రాలు ★

తిరుపతి—కన్యాకుమారి యాత్ర

దక్షిణాదిలోని ప్రముఖ యాత్రా స్థలాలను గురించి, వాటి స్థల మహత్యాలను గురించి అక్కడి సుందర దృశ్యాలను గురించి కన్నులకు కట్టినట్టు చూపే పూర్తి రంగులచిత్రం తిరుపతి—కన్యాకుమారి యాత్ర.

పేద కుటుంబాలకు చెందిన వారు—కూలీలూ, తమిళులు, కన్నడిగులు, మళయాళీలు, వృద్ధులు, స్త్రీలు, యువకులు, యువతులు అంతా ఒక బూరిస్టు బస్సులో యాత్రలకు బయలు దేరతారు దారిలో చిన్న పిల్లల అల్లరితనం, ఫైర్‌పంక్చర్, దోపిడిగాండ్ల వెడల అనే ఇబ్బందులు మొదటిగా తిరుపతి వెంకటేశ్వరస్వామిని సందర్శన—ఈ యాత్రికబృందంలోని ఒక డాక్టరుగారు తన చెయ్యి వాచి తగ్గితే వెంకటేశ్వరస్వామికి వజ్రపు టుంగరం ముడుపు చెల్లిస్తానని మొక్కుకొని, తీరా మొక్కు చెల్లించే సమయానికి మెడికాలిటీ, ఉంగరం దాసంతటదే హుండీలో పడుతుంది ఈ అద్భుత సంఘటనకు యాత్రికులందా ఆశ్చర్యం చెందుతారు

అక్కడి నుంచి తిరుచానూరు, తర్వాత మధుర మీనాక్షి సందర్శన అక్కడ నుంచి తిరువణ్ణామలై యాత్ర చాముండీశ్వరి సందర్శన. విశేషగా కన్యాకుమారి యాత్ర ఇక్కడే విద్యతో ప్రయాణం చేస్తున్న ప్రేమికుల జంట తమలు పలించి, వారికి వివాహం జరుగుతుంది.

ఈ చిత్రంలో చెప్పుకొనదగినది కన్యాకుమారిలో తీసిన దృశ్యాల చిత్రీకరణ విజయవాడ పిక్చర్స్‌వారు నిర్మించిన ఈ చిత్రంలో వివిధ యాత్రా స్థలాల చిత్రీకరణ బాగున్నది భానుమతి గారు పాడిన పాటలు, శాస్త్రీయ సంగీతాలు ఇంపుగా ఉన్నాయి మాటలు,పాటలు, శ్రీశ్రీ. సంగీతం ఎ. ఎ. రాజు, కథ, డైరక్షన్ ఎ. వీ. వ్యాసరావు సమకూర్చారు ఫోటోగ్రఫీ ఎస్. మల్లారావు, ఆంధ్రలో విజయ కంబైన్స్ ద్వారా విడుదలైంది.

—గాంధి

దో రాహా

నాలా రోజులు ఆంగ్ల చిత్రాల ప్రవాహాన్ని ఇండియన్ మార్కెట్‌లోకి వచ్చి దేశవాళీ చిత్రాలపై దెబ్బతీయకుండా కాపాడాలని ఫిలిం ప్రచారం ఆందోళన చేసింది. కాని సెన్సార్‌వాళ్ళు చెవియొగ్గి వినలేదు. హిందీ సినిమా దీన్ని ఒక ఛాలెంజిగా తీసుకుంది. ఉదాహరణకి విజయవాడ నగరంలో ఇంగ్లీష్‌చిత్రాలు ప్రదర్శించే థియేటర్‌లు కూడా "ఏ" సర్టిఫికేట్ గల పూనా యిన్‌స్టిట్యూట్ నటీమణులతో ప్రకాశించే దేశవాళీ హిందీ చిత్రాలను ప్రదర్శిస్తున్నాయి.

అధునాతన సమాజపుటలవాట్లు, ఆడంబరాలు, స్వేచ్ఛా స్నేహసంబంధాలు భారతీయ స్త్రీ శరీరారోగ్యానికి, మానసిక ఆనందానికి ఎంత మాత్రం సరిపడవు అన్న 'సీత'ని చెప్పటానికి రామదయాల్ 'ఏ' సర్టిఫికేట్ మార్గాన్ని ఎన్నుకున్న బోరాబో చిత్రంలో 'రాధా సలూజా' పేద రెండురకాల భావం పడ్డది. ఆ అమ్మాయి ప్రేమ సన్నివేశాల్లోను బోలెడు స్కైరాలా పడుచులని వచ్చింది. చూసేవారికి మధురంగా ఉంటుంది అని సినిమా నిర్మాత ఆనుకుంటున్న ప్రేమ సన్నివేశాలు, 'రేప్' అనగా, మానభంగం చేసే సంఘటనల్లో కూడా 'రాధా' లా నటించిన కుని తాంటి చాదస్తుల సిగుభాతని మాల గోపేంత అమ్మడ్డది.

అనిల్ ధవన్ ఒక రవీంద్ర భారతి అను పేరుగల గొప్ప ఆదర్శవాదులు గల రచయిత. లైబ్రరీలో లోపాలున్నను ప్రోత్సహించే పుస్తకాలేగాని "స్విమ్మింగ్‌పూల్" డ్యూయిట్ పాటలు రాయమన్న శపథం చేసినవాడు. కాని తనదాకా వస్తేగాని తగుపు తెలీదు అన్నట్టు.—

'మేనకోడలు'లో జమున, కృష్ణ.



ఎవయుగ ఫిలిమ్స్‌వారు విజయవాడ హోటల్ మనోరమలో ఏర్పాటుచేసిన పత్రికాగోష్ఠిలో అంతా మనమంచికే చిత్రనిర్మాత భానుమతి ప్రసంగిస్తున్న దృశ్యం.

భానుమతితో పలుప్రాంతాలలో మహిళల యిష్టాగోష్ఠులు

భరణిపిక్చర్స్ అంతా మన మంచికే విడుదలయిన సందర్భములో ఆ చిత్రంలో నటించి దర్శకత్వం వహించిన పద్మశ్రీ భానుమతి ఏప్రియల్ 26, 27, 28 తేదీలలో వివిధ పట్టణాలలో అనేక మహిళా సమావేశాలలో పాల్గొని మహిళలతో యిష్టాగోష్ఠి జరిపారు.

26 వ తేదీ సాయంత్రం విజయవాడ నందు ఆంధ్రా ఫిలిం ఛాంబర్ హాలులో జరిగిన సమావేశానికి శ్రీమతి లోకా రత్నమాల అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి విజయవాడలోని ఉద్యోగినులు, మహిళాధ్యాపకులు, టీచర్లు, వైద్యవృత్తి నటీమణులు దాదాపు 300 మందికి పైగా విచ్చారు. ఆకాశవాణి స్టేషన్ డైరెక్టర్ శ్రీ బి. రజనీకాంతరావు, శ్రీ రావూరి సత్యనారాయణ, శ్రీ కంభంపాటి అక్కాజీరావు "అంతా మన మంచికే" చిత్రం గురించి, ఆ చిత్రంలో పద్మశ్రీ భానుమతి పాడిన, ఆడిన పాటలు సంగీతము ప్రశంసిస్తూ ఉపన్యసించారు. తరువాత శ్రీ కాటంరాజు సరసయ్య "సమాజంలో స్త్రీల సమస్యలు — వీటి పరిష్కారాలు" అను విషయంపై ఒక వ్యాసము సమర్పించారు. పద్మశ్రీ భానుమతి ప్రసంగిస్తూ, తమ భరణి సంస్థ ద్వారా మంచి చిత్రాలను అందజేయటానికి చేస్తున్న కృషిని వివరించారు. "అంతా మన మంచికే" చిత్రం తీయటానికి గల కారణాలను వివరించారు. పాశ్చాత్య సంగీత వ్యామోహంతో మన హిందూ సాంప్రదాయంలో కూడిన కిరాట్టు, హిందూస్థానీ మొదలగు సంగీతాలు మరచి పాశ్చాత్య లా రోజుల్లో తాను ఆ సంగీతాన్ని తన చిత్రంలో ప్రవేశపెట్టి, సమంధిన పాటల మధ్యలో వివరించడం జరిగిందనీ చెప్పారు. తన చిత్రంలోని పాటలు విశేష జనాకర్షణ పొందుతున్నవి). తరువాత శ్రీ కె. సరసయ్య వందన సమర్పణ చేశారు.

27.4. 72 సాయంత్రం గుంటూరులో మెడికల్ కాలేజ్ ఆడిటోరియం నందు శ్రీ లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్ వారు ఏర్పాటు చేసిన సమావేశానికి శ్రీమతి ఉషాచంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. అంతా మన మంచికే చిత్రం గురించి పద్మశ్రీ భానుమతి సంగీత మాధుర్యాన్ని గురించి శ్రీమతులు శీలాకృష్ణన్, సుశీలాసుమంతి, పాలిటెక్నిక్ పువిన్స్ కాలేజి ప్రిన్సిపాల్ మాట్లాడారు. శ్రీ దేశిరాజు వెంకట్రావు పరిచయం చేశారు. పద్మశ్రీ భానుమతి తన ఉపన్యాసానంతరము సభికుల కోరికపై తన పాత చిత్రంలోని ఒక పాటను మహోహరంగా పాడి ప్రేక్షకులను తన్మయులను గావించారు.

28.4.72 బుధవారం ఏలూరులో కేజీడీ క్లబ్ నందు జరిగిన సమావేశంలో శ్రీమతులు చిత్రపు కల్పకం, జంధ్యాల జ్యోతి, దుర్గా రామకృష్ణ మొదలగువారు మాట్లాడారు. పద్మశ్రీ భానుమతి కృతజ్ఞత తెలుపుతూ ఉపన్యసించారు. ఆ తర్వాత అదే సంధ్యాన్నం మచిలీపట్నం లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో అనేక మంది ఉద్యోగినులు, నటీమణులు మొదలగువారు సుమారు మూడు వేల మంది మహిళలు పాల్గొన్నారు.

తరువాత పద్మశ్రీ భానుమతి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ సీమ్మాట పురపాలక సంఘము వారు పౌర సన్మానము జరిపారు. తరువాత శ్రీమతి భానుమతి మాట్లాడుతూ తన జీవితములో యీ రోజు సువర్ణాక్షరాలతో లిఖించతగ్గ రోజు, ఎన్నటికీ మరువలేనని మాట్లాడి కృతజ్ఞతలు తెలిపారు.

'శ్రీ కృష్ణాంజనేయ యుద్ధం'లో ఆంజనేయుడు రాజనాల

రాజ కోర్కెను తిరస్కరిస్తాడు. దానితో విష్ణుసర్పుడు సైన్యంతో కుసుమగుప్తుని రాజ్యంపై దండెత్తుతాడు. విశేష జనసమ్మర్దం జరుగుతుంది. పట్టణ ప్రజలు మహారాజ వద్దకు వచ్చి, తాము కుసుమగుప్తుని ఏదో విధంగా ఒప్పించగలమని, కొంతగడువు ఇవ్వవలసిందని, యుద్ధం మానవలసిందని కోరుతారు. విష్ణుసర్పుడు అందుకు అంగీకరించి తిరిగి వెడతాడు. కులప్రజలంతా కుసుమగుప్తునివైపు ఒత్తిడితెస్తారు. వాసవిని హత మార్చడానికి కూడా కుట్రపన్నుతారు. తన మూలంగా వంశానికిలోపిగా నష్టాన్ని గుర్తించిన వాసవి తాను అగ్నిలో ప్రయోపవేశంచేసి శిష్ట సాధ్వీ వధకి చేయకూడదని చెప్పి, అందుకు ఏర్పాట్లు చేయమని కోరుతుంది. ఆమెతో పాటు ఆమెతలిదండ్రులు, పురికొందరు పురప్రజలు కూడా ఇష్టసాధ్వీత్వం చేరడానికి సిద్ధమవుతారు. వాసవి తాను ప్రాయోపవేశం చేసేముందు తాను పార్వతీదేవి నన్న విషయం పౌరులకు తెలిపి, వారికి సితిలోదలు గలిపి, విష్ణువర్ధనరాజు ఆక్కడికివచ్చేలోగా అగ్నిలో దూకిస్తుంది. దీనితో పౌరులు కూడా ఆమెను అనుసరిస్తారు. ఆ సమయానికి అక్కడికి వచ్చిన విష్ణువర్ధనుడు ఉన్మత్తుడై తాను కూడా ప్రయోపవేశంచేస్తాడు. ఆవిధంగా అతని శాప విముక్తి కలుగుతుంది.

ఇది కన్యకాపరమేశ్వరి కథ చిత్రం సంక్షిప్త గాథ. భక్తిరస ప్రధానమైన ఈ చిత్రానికి హొన్నూరు కృష్ణమూర్తి దర్శకత్వం వహించారు. రచన గబ్బిట వెంకటరావు, సంగీతం రాజ —నాగేంద్ర— బి. గోపాలం. శ్రీ వెంకటరామా ఫిలిమ్స్‌వారు నిర్మించిన ఈ చిత్రం నిర్మలా ఫిలిమ్స్‌వారు విడుదల చేశారు.

—గాంధి.

వి. ఎల్. ఎన్. పిక్చర్

మామంచి అక్కయ్య చిత్రాన్ని నిర్మించిన కె. ఆనందమోహన్‌ఆధ్వర్యంలో వి.ఎల్.ఎన్. పిక్చర్స్ ఒక సోషియో క్రయిమ్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కథ, మాటలు, పాటలను పీటూరి వ్రాశారు. సంగీతాని సత్యం, ఛాయాగ్రహణ ప్రకాష్ నిర్వహించే ఈ చిత్రానికి విజయ్ దర్శకుడు. ప్రధాన పాత్రలను రామకృష్ణ, విజయలలిత, ప్రభ కరరెడ్డి పోషిస్తారు.

★ అవీ - ఇవీ - అన్నీ ★

ఏ. వి. ఎం. లో శోభన్!

'సుగంధపిమ' (అత్మగౌరవం) పేరిట తమిళంలో విజయమవుతూ ప్రదర్శనమవుతున్న చిత్రాన్ని ఏ. వి. ఎం. సంస్థ తెలుగులో నిర్మిస్తున్నారు. చిత్రకథను ఏ. ఎస్. ప్రకాశం వ్రాశారు. ఈ సాంఘిక చిత్రంలో కథానాయకుడి పాత్రను శోభన్‌బాబు ధరిస్తారు. మరొక నాయకుడి భూమికను క్రిష్ణ పోషించగలరని తెలుస్తోంది. శోభన్—క్రిష్ణలు కలసి నటించడం ఆ కథకికి యింతేని బలంగా ఉంటుంది. తమిళ ప్రతి దర్శకత్వం వహించిన పట్టుగారి తెలుగు వెర్షన్‌కికూడా. . . ఈ చిత్రంలోయిద్దరు నాయకులు ఉన్నారు. మేటి నటీమణులే ఆ రెండు పాత్రలను పోషిస్తారు.

చక్కటి చిక్కటి కుటుంబ యితివృత్తం గల యీ చిత్రానికి మధ్యాదు ధియేటర్లలో టిక్కెట్లు తొలకడంలేదు.

ప్రేమసూత్రం

సరళగా పాటకలోకాన్ని ఆకర్షించిన ఆనందరామం విరచితమైన 'ప్రేమసూత్రం' చిత్రరూపాన్ని దాల్చబోతోంది.

శ్రీధర్ ప్రొడక్షన్స్ నిర్మించే ఈ చిత్రానికి భమిడిపాటి రచయిత. స్క్రీన్‌ప్లే, దర్శకత్వాన్ని కె. ఎస్. ప్రకాశరావు నిర్వహిస్తున్నారు. సంగీతాన్ని రమేష్ నాయుడు,కూర్పును మార్తాండ్ చేపట్టారు. కథానాయకుడి పాత్రను శోభన్‌బాబు పోషిస్తారు. వాయిక భూమికలను శారద—జయంతి ధరిస్తున్నారు. జూన్‌లో షూటింగు ప్రారంభ మవుతుంది. మంచి నవలకి వెండితెర యోగాన్ని ప్రసాదిస్తున్న నిర్మాతలు గిరిబాబు, సౌర్య చంద్రరావులను అభినందించాలి.

'మేనకోడలు' పూర్తయింది

రవిశంకర్ పిక్చర్స్ నిర్మించే మేనకోడలు షూటింగు పూర్తయింది. జ్యోతి మాస పత్రికలో సీరియల్‌గా ప్రచురితమవుతున్న శిక్ష యొక్క సినిమా రూపమే మేనకోడలు. కథను మాదిరెడ్డి సులోచన వ్రాశారు. మాటలను దాసరి నారాయణరావు, సంగీతాని ఘంటసాల, చాయను రాయ చౌదురి నిర్వహించారు.

చిత్రంలో కనిపించే ప్రధాన పాత్రలన జమున, సూర్యకాంతం, రేణుక, లోజా రమణి, కృష్ణ, గమ్మడి, రాజబాబు కె. వి. పటల, రావు గోపాలరావు, సత్యనారాయణ (గెస్టు) పోషించారు. శ్రీదేవి సేం బి. ఎస్. యాన దర్శకుడు. ఆనిల్ ప్రభాస్ విడుదల ఈ సాంఘికాన్ని వై. సునీల్ చౌదురి నిర్మించారు.

'శాంతి నిలయం'

శ్రీ గణేష్ చిత్రాలయ నిర్మిస్తున్న శాంతి నిలయం షూటింగు దాదాపు పూర్తయింది. ఈ చిత్రానికి మాటపాటలను ఆచార్యశ్రేయు వ్రాశారు. కథను, వైకుంఠ రామశర్మ కలం వ్రాసింది. ప్రముఖ దర్శకులవద్ద శిక్షణ చేసిన వైకుంఠ రామశర్మ నిర్దేశకత్వంలో సరళ భరితంగా తయారైన ఈ చిత్రానికి కోదండపాణి మధురమైన సంగీతాన్ని కూర్చారు. యువ దర్శకుల్లో ప్రముఖుడు పెన్నిన్ని వి. ఎస్. ఆర్. కృష్ణారావు శాంతినిలయం చిత్రానికి కథనం అందిస్తున్నారు. ఈ చిత్రంలో శోభన్‌బాబు, ఎస్వీ రంగారావు, నాగభూషణం, రాజబాబు, రావి కొండలరావు, అంజలీదేవి, చంద్రకళ, విజయభాను రాధాకుమారి, జాస్తి ప్రధాన పాత్రలను పోషించారు.

'ఆజన్మ బ్రహ్మచారి'

రేఖా అండ్ మురళి ప్రొడక్షన్స్ నిర్మించనున్న నవ్వుల చిత్రమే 'ఆజన్మ బ్రహ్మచారి' తమిళంలో "కాశియాత్ర" పేరిట బహుళ ప్రజాదరణ పొందిన నాటకానికి పద్మనాభం తెలుగు తెరరూపాన్ని యివ్వడానికి పూనుకున్నది. అద్యంతం కడుపుబ్బ నవ్వించే అంశాలున్నాయి యీ చిత్రంలో పద్మనాభం, నాగభూషణం ముఖ్యపాత్రధారులు. జూన్‌లో షూటింగ్ ప్రారంభం.

1971 లో విడుదలైన చిత్రాలు

గత సంవత్సరం ఇండియాలో తయారైన చిత్రాలు 433. మొదటి స్థానం 117 చిత్రాలను నిర్మించిన హిందీకి దక్కింది. 85 చిత్రాలు నిర్మించి ద్వితీయ స్థానాన్ని తెలుగుసరంగం అందుకుంటుంది.

తమిళంలో 73, మళయాళంలో 52, కన్నడంలో 36 నిర్మింపబడ్డాయి. బంగ చిత్రాలు 30, మరాటీ చిత్రాలు 23, పురుదూ చిత్రాలు 4, గుజరాతి చిత్రాలు—3, పంజాబీ చిత్రాలు2, ఆంగ్ల ఒరియా, సింధి తలకొకటి చొప్పున విడుదలయినాయి. అన్ని కలిపి 433 అయినాయి.

— శ్రీనివాస్

ఎర్రమాన నటి లీలారాణి

"సినిమా థియేటర్‌ల మేనేజిమెంట్" పై ఉద్గ్రంథం : విజయవాడ సభలో ఆవిష్కరణ

మంచి సినిమా థియేటర్‌లుంటే చెడ్డ సినిమాలు కూడా లాభాలు చేయగలవే అవకాశాలున్నాయి. అయితే థియేటర్‌ల మానేజిమెంట్ అన్నది థియేటర్‌లను లక్షల వ్యయంచే నిర్మించటంకన్న కష్టమైనవి పని. సమయజ్ఞత, జనరల్ మానేజర్, సినిమారంగంలోను భవన నిర్మాణ రంగంలోను ఎంతో కాలంగా చాలా అనుభవం గడించిన, విదేశయానం కూడా చేసి మానేజిమెంట్ విషయాలు అధ్యయనం చేసిన శ్రీ కాట్రగడ్డ సరసయ్య వ్రాసిన "థియేటర్ మానేజిమెంట్ అనే గ్రంథాన్ని ఏప్రిల్ 28వ తేదీనాడు మనోరమ హోటల్‌లో పూర్తి అధినేత జి. కామరాజు, భరణీ పిక్చర్స్ నిర్మాత శ్రీమతి భానుమతి హాజరైన ఒక ప్రత్యేక సమావేశంలో ఆవిష్కరించారు.సభకు శ్రీ వి. రామారావు అధ్యక్షత వహించారు.

ఇంత ఉపయోగకరమైన గ్రంథాన్నిఆవిష్కరించటం నాకు పరమానందంగా ఉంది అని హృదయపూర్వకమైన కొత్తరకం పాత్రలో జీవించిన "అంతా మన మంచికే" చిత్రకథ సారథి శ్రీమతి భానుమతి అన్నారు.

శ్రీ కామరాజు తమ ప్రసంగంలో యీ గ్రంథ రచయితకు చిన్న చిన్న విషయాలలో కూడా గల ప్రత్యేక శ్రద్ధను అనితర సాధ్యమైన పోషకను ప్రశంసించారు. మంచి థియేటర్ అటు నిర్మాతకు యిటు ప్రేక్షకులకికూడా లాభాన్ని ఆనందాన్ని యిచ్చే వంతెన లాంటిది. చక్కని హాలు నిర్మించటం ఒకఎత్తు. దాన్ని నిర్వహించటం మరొక ఎత్తు. థియేటర్‌లు ఎలా ఉండాలి వాటిని ఎలా నిర్వహించాలి అన్న అంశాలన్ని క్షుణ్ణంగా పాందు పరచబడిన యీ గ్రంథం లాంటిది తెలుగులోనే కాదు ఇంతవరకు యితర భాషలలో కూడా రాలేదు దీనిని యితర భాషలలోకి అనువదించాలి అని శ్రీ కామరాజు సూచించారు. డా. కొమ్మూరి వేణుగోపాలరావు థియేటర్‌ల నిలువలపై సమగ్రమైన యీ గ్రంథ రచయిత ఒక కొత్త తరంగమైన చిత్ర వ్యాపార సీమలో రాణిస్తున్నారని థియేటర్‌లలో గల సాధక బాధకాలను ప్రేక్షకునిగా తమ అనుభవాలను వివరించారు. గ్రంథ రచయిత తగురీతి సమాధాన మిచ్చారు.

5 గురు గెలుపొందినవారు!

సిజర్స్ తారలను గుర్తించండి

పోటీ ఫలితములను ప్రకటిస్తున్నాము

గెలుపొందినవారు రూ. 20,000 లను పంచుకుంటారు.

255 గురు రన్నర్స్-అప్ బహుమతి రూ. 20,000 లను పంచుకుంటారు.

వీరే గెలుపొందినవారు!

1 శ్రీ జమాల్ అహమ్మద్
గయ (బీహార్)

2 శ్రీ ఎ.వి.జె. రాజన్
న్యూ ఢిల్లీ

3 శ్రీమతి బి. భట్టాచార్య
కలకత్తా

4 శ్రీ చందు బోస్
కలకత్తా

5 కుమారి కృష్ణారే
కలకత్తా

ఈ పోటీ నిబంధనలు మరియు షరతులు (నిబంధన 8బి) ననుసరించి విశేషంగా ఎన్నుకొనబడినవారికి బహుమతులు ఇవ్వబడినవి. ప్రతిచోట బహుమతి మొత్తము రూ. 20,000లు పూర్తిగా నిరియిన జవాబులను పంపిన పోటీదారులకు పరిపూర్ణంగా పంపబడినది.

కన్నర్స్-అప్—ఒక్క శబ్దంలో ఎంపికలను పరకిన పోటీదారులు — పిన, పిన బహుమతులు పొంది మొత్తపు విలువను సరిసమంగా పంచుకుంటారు. వారు పోస్టుద్వారా తెలుపబడుతుంది.

న్యాయ నిర్ణేతలందరూ కలసి సమర్పించిన సరియైన జవాబు ఆక్షర పొందుపరుస్తున్నాము. న్యాయనిర్ణేతలుగా వ్యవహరించినవారు: శ్రీ మృణాల్‌సేన్ (ప్రముఖ చిత్రనిర్మాత) శ్రీమతి అపర్ణాసేన్ (ప్రముఖ నటీమణి) శ్రీ కైదీన్ మజుందార్ (ప్రఖ్యాత పెన్సిల్ ఆర్టిస్టు).

"సిజర్స్ 'తారలను గుర్తించండి' పోటీ న్యాయ నిర్ణేతలమైన మేము-పోటీకి వచ్చిన ప్రతిలో పత్రము అన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి, సరియైన జవాబులో పోల్చితిమి, పోటీ నిబంధనలను మరియు షరతుల ననుసరించి, మొదటి బహుమతిని పైన పేర్కొన్న వారికి యివ్వవలెను నిర్ణయించాము. రన్నర్స్-అప్ బహుమతుల విషయంలోనుండి మా నిర్ణయాన్నితరువాత మేము పోటీ నిర్వాహకులకు తెలియజేశాము. పోటీ నిబంధనలు ప్రకారము గెలుపొందిన పోటీ దారులకు వారే నిజముగా తెలియజేయబడగలరు."

సరియైన జవాబు

పోటో నెంబరు.	సరి నటుని పేరు
1	అశోక్‌కుమార్ (2)
2	సంజీవ్‌కుమార్ (8)
3	సంజీవ్‌కుమార్ (8)
4	విమి (5)
5	జో (17)
6	రాజేంద్రకుమార్ (9)
7	మహమూద్ (11)
8	ఫైరాబాను (13)
9	షర్మిలా టాగూర్ (4)
10	ధర్మేంద్ర (6)

బహుమతులు మే 31. 1972లోగా పంపబడును

నేడే విడుదల!

బద్రీనాథ్
సోమనాథ్
బృందావన్
అమర్‌నాథ్
లక్ష్మణఝూల
హరిద్వార్
ఋషికేశ్
అంబర్‌నాథ్
పశుపతినాథ్
కేదారనాథ్
గోపాలపూర్
జ్యోతిర్లింగ్
కలకత్తాకాళి
పురిజగన్నాథ్
తారకేశ్వర్
భువనేశ్వరి
ప్రయాగ
ఉజ్జయిని
అంబాజీపాలా
ద్వారకా
పుష్కర్
గిరినార్

అమృతసర్
మాతావైష్ణవదేవి
పండరీపూర్
గయ
కాశీ
పోర్‌బందర్
కపిలగయ
సిరిడీసాయిబాబా
అన్నవరము
తిరుపతి
కాళహస్తి
మధుర
తంజావూర్
రామేశ్వరము
కన్యాకుమారి
కుంభకోణం
శ్రీరంగపట్టణం
బేలూర్‌మఠ్
తుల్జాపూర్

మన్నారు పుణ్యక్షేత్రములతో నిండిన భక్తిరసప్రధాన చిత్రం

రూపేష్ ఫిలింస్ వారి
సంపూర్ణ తీర్థయాత్ర (తెలుగు)
మాటలు: పాటలు శ్రీశ్రీ
సంగీతం: పెండ్యాల
ఆంధ్ర: చిత్రభారతి
కోడేడీ: రమేష్ పిక్చర్సు (కడప)

ప్రకటన

ది 1–5–1972 నుండి ఈ దిగువ సుపరిచితులైన వారి ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక, మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు మా న్యూస్ వెండర్లుగా నియమించడమైనది.

పేరు	ఊరు	జిల్లా
శ్రీ కర్రి సూర్య నారాయణ	ద్రాక్షారామం	తూర్పుగోదావరి

కె. సుబ్బారావు సంతివెలుగు గుంటూరు
3–5–72 నుండి
మహ్మద్ అబూబేకర్ జడ్చర్ల మహబూబ్ నగర్ జిల్లా

మేనేజరు, ఆంధ్రప. తిక

ఆంధ్ర సచిత్ర వార పత్రిక చదవండి



అన్ని తరగతులవారినీ ఆకర్షిస్తున్న చిత్రం